18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 12 జనవరి 2025 | పేజీలు 15

### క్రీడా సమ్మేళనంలో అబ్బురపరిచిన
# విద్యార్థుల విన్యాసాలు

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీసత్యసాయి క్రీడా సమ్మేళనం లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. శనివారం ఉదయం పుట్టపర్తి ప్రశాంతి నిలయంలోని హిల్ వ్యూ స్టేడియం లో శ్రీ సత్యసాయి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. సత్య సాయి ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్, చక్రవర్తి తదితరులు క్రీడా సమ్మేళనాన్ని ప్రారంభించారు. ప్రశాంతి నిలయం క్యాంపస్ తో పాటు అనంతపురం, ముద్దునహళ్లి, బృందావనం క్యాంపస్ లకు చెందిన వందలాదిమంది



విద్యార్థినీ విద్యార్థులు క్రీడా సమ్మేళనంలో పాల్గొన్నారు.

04



### స్వాతంత్ర్య పోరాటానికి
## నాయకత్వం వహించిన
# వీరుడు వడ్డే ఓబన్న

- ఆయనను స్ఫూర్తిగా యువతకు సేవలు అందించాలి
- రెవిన్యూ భవన్‌లో జరిగిన జయంతి ఉత్సవంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి
- వడ్డే ఓబన్నకు నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, వడ్డెర సంఘం నాయకులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ స్వాతంత్ర్యం కోసం విరోచితంగా పోరాడిన వీరుడు వడ్డే ఓబన్న అని జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమర్ వి. కొనియాడారు. జిల్లా కలెక్టరేట్లోని రెవెన్యూ భవనం లో శనివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత వడ్డే ఓబన్న చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, కడప ఆర్టీసీ రీజినల్ చైర్ పర్సన్ పూల నాగరాజు, అసిస్టెంట్ కలెక్టర్ బి.వి నూత్న, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే కుంచపు వెంకటేశులు, టీడీపీ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి మాట్లాడుతూ వడ్డే ఓబన్న ఒక కులానికి, ప్రాంతానికి చెందినవాడు కాదని, ఆంధ్ర రాష్ట్రానికి నాయకుడు మాత్రమే కాదని, భారతదేశా నికి స్వతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన ఒక వీరుడు అని అన్నారు. భారతదేశం బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్రం పొందడంలో ఎవరెవరు వీరుడు పోరాడారు అంటే మహాత్మా గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, తదితరుల గురించి మాట్లాడుకుంటామని, అయితే దేశంలో ప్రతి రాష్ట్రంలో, ప్రాంతం లో ఒక్కొక్క నాయకులు ఉండేవారని, వారు పెద్ద స్థాయిలో గుర్తింపు పొంద లేదని, అయితే వారు చేసిన కృషి ఎంతో గొప్పది అన్నారు. 9,000 మంది ప్రజల లో స్ఫూర్తిని నింపి ఒక సైన్యంగా మార్చి బ్రిటిష్ పరిపాలనలో పేదల నుంచి ఎక్కువ పన్నులు వసూలు చేస్తామంటే ఎటువంటి సహకారం లేకుండా పోరాటం చేశారని చివరికి వడ్డే ఓబన్న కూడా ప్రాణాలను పోగొట్టుకు న్నారన్నారు.

మిగతా 3లో



### రాజకీయాలకతీతంగా
# సీఎంఆర్ఎఫ్ అందిస్తున్న ప్రభుత్వం ఇది..

**ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సీఎంఆర్ఎఫ్ ఆపద్బాంధవుడిలా మారింది..**

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత..**

**నియోజకవర్గంలో నలుగురికి 9.70లక్షల చెక్కుల పంపిణీ..**

**రామగిరి మేజర్ న్యూస్:** రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి కింద పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం ఇది అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నియోజకవర్గంలోని నలుగురు బాధితులకు సీఎం సహాయ నిధి కింద 9.70లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. రామగిరి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన అమరనాథ్ కు 4లక్షల 50వేలు, చెన్నేకొత్తపల్లి మండలం నామాల గ్రామానికి చెందిన మురళి ముత్యాలకు 2లక్షల 56వేలు, అనంతపురం రూరల్ మండల

మిగతా 2లో



### వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని
# ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి
### ఎస్పీ వి రత్న

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫెన్ హాల్లో స్వతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వడ్డె ఓబన్న గారి గొప్పతనాన్ని వివరిస్తూ, జనవరి 11, 1807న నంద్యాల జిల్లా, సంజమల

మిగతా 4లో

# ఎమ్మెల్యే కందికుంట సుడిగాలి పర్యటన

**మండల కేంద్రంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**కుంట్లపల్లోలపల్లెలో గోకులం షెడ్ ప్రారంభం**

**నల్లచెరువు, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ శనివారం నల్లచెరువు మండలంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ముందుగా మండల కేంద్రంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వడ్డే కులస్తులందరికీ ఓబన్న జయంతి శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మండల పరిధిలోని దేవరిం టిపల్లి లో పలు కుటుంబాలను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పరామర్శించారు. కుంట్లపల్లోలపల్లెలో నూత నంగా నిర్మించిన గోకులం షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ కూటమి పార్టీ అధికారం చేపట్టిన రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని మరోవైపు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఐదేళ్లలో



జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, జగన్మోహన్ రెడ్డి అవినీతితో రాష్ట్ర ఆదాయ వనరులు దెబ్బతీసి రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టేసిన దుస్థితి నెలకుంద న్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రోడ్డుపై గంపెడు మట్టి వేసిన దాఖలా లు లేవని విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతున్న దని అందులో భాగంగా నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, ఈ సందర్భం గా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపా రు. 18 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపే విధంగా ప్రణాళిక

మిగతా 2లో



# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాకారోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాకారోత్సవం వైభవంగా మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకా నాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మూలమూర్తికి విశిష్ట పూజలు ఆచరించారు. స్వామి వారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తుల కు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిలో కొలువు దీర్చారు. తదుపరి సతీ సమేత స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదర్శనలు జరిపారు. నరసింహ స్వామి

మిగతా 2లో

## రాజకీయాలకతీతంగా సీఎంఆర్ఎఫ్ అందిస్తున్న ప్రభుత్వం ఇది..

మొదటి పేజీ తరువాయి

పరిధిలోని చియ్యేడుకు చెందిన గాజుల షాకీర్‌కు 39వేల 752 రూపాయలు, ఆకుతోటపల్లికి చెందిన గుగ్గుళ్ళ అశ్వినికి ఎల్.ఓ.సి కింద 2లక్షల 25వేల రూపాయల చెక్కులను అందజేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీకి చెందిన నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వైద్యం పరంగా అధికంగా ఖర్చులు పెట్టుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాకారోత్సవం

మొదటి పేజీ తరువాయి

వారికి ప్రాకారోత్సవం నిర్వహించి తదనంతరం ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపం లో కొలువు దీర్చారు . మధ్యాహ్నం స్వామివారి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, నరసింహులు, దండా వెంకటేశులు, నాగేంద్ర, సమస్త భక్తజనం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందికుంట సుడిగాలి పర్యటన

మొదటి పేజీ తరువాయి

రూపొందించామని అందులో భాగంగానే పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు.నాయకులు కూడా బాధ్యతగా తీసుకొని ఎప్పటికప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సూచించారు. ఎపిడి రమేష్ బాబు, కన్వీనర్ రాజశేఖర్, ఎంపీడీవో రఘునాథ్ గుప్త, తహసిల్దార్ రవికుమార్, సర్పంచ్ పంచరత్నమ్మ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, ఏపీవో మంజుల, వెటర్నరీ వైద్యాధికారి మల్లికార్జున, మాజీ ఎంపీపీ మాబు సాబ్, మాజీ మండల కన్వీనర్ శివా రెడ్డి, మాజీ జెడ్పిటిసి అబ్దుల్ ఖాదర్, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎద్దుల అంజనప్ప, తనకల్లు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు, మాజీ సర్పంచ్ కుండా వెంకటరమణ, నాగరాజు, కిరణ్, ప్రసాద్ చౌదరి, గుత్తాప్రసాద్, ఆనంద్, జక్కా లక్ష్మీ నారాయణ, ఉపాధి హామీ సిబ్బంది, ఈసీ, బాలు, టి.ఏ లు గంగాధర్, జహీర్ అబ్బాస్, అనసూయమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు నరేంద్ర, జగదీశ్, చంద్ర, భాస్కర, జ్ఞానేశ్వర గంగరాజు, శీనా, ముస్తఫా, రమేష్, వెంకటప్ప, మహేష్, బాబ్జాన్. గంగన్న, గౌతమ్, వెంకటేష్, టిడిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం



గుత్తి, మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుడు మహనీయులు వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ అన్నారు. పట్టణంలోని వడ్డే ఓబన్న విగ్రహం వద్ద సూర్య వంశవడియా రాజుల సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి జిల్లా అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటీష్ వారి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సమరము జరిపిన వీరుడు వడ్డే ఓబన్న అన్నారు. అంతేకాకుండా తెల్ల దొరల గుండెల్లో దడ పుట్టించిన రేనాటి వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి సర్వ సైన్యాధ్యక్షుడు మహ ధీరుడు వడ్డే ఓబన్న అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యవంశ వడియా రాజుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి.లక్ష్మీదేవి, అధ్యక్షులు చిరంజీవి, నాయకులు చంద్ర, రామాంజినేయులు, వెంకటేశు, శ్రీనివాసులు, నాగరాజు, రమేష్ ప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షులు యంకే చౌదరి, మండల కన్వీనర్ బర్జివలి, మండల ఉపాధ్యక్షులు పల్లా సాంబశివయాదవ్, టిడిపి నాయకులు చికెన్ శీనా, రమేష్, ప్రతాప్, లక్ష్మణ్‌రావుతో పాటు వడ్డే కులస్తులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి జాతరలో అన్నదానంకు ఆర్థిక విరాళం

### గ్రామ పెద్దలకు రూ.10,000లు ఆర్థిక వితరణ

### అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు, కుబేర యాదవ్



శెట్టూరు, మేజర్ న్యూస్ : శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జాతరలో భక్తులకు అన్నదానం నిర్వహించడానికి జి కుబేర్ యాదవ్ ఆర్థిక విరాళం అందజేసినట్టు ఆ మల్లిపల్లి గ్రామస్తులు పేర్కొన్నారు. శనివారం కళ్యాణదుర్గం మండలంలోని మల్లిపల్లి గ్రామంలో జనవరి 21న శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు జాతర మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోని జాతర సందర్భంగా, భక్తాదులకు గ్రామ ప్రజలకు చౌడేశ్వరి దేవి జాతర మహోత్సవములో అన్నదాన కార్యక్రమము చేయుటకు, మల్లిపల్లి గ్రామ పెద్దలు, భక్తాదులు శెట్టూరు మండలంలోని మంగంపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియరు నాయకులు, అనంతపురం జిల్లా అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షులు జి. కుబేర యాదవ్ ను ఆశ్రయించారు. ఆయన స్వగృహంలోనే మల్లిపల్లి గ్రామ పెద్దలకు రూ,పదివేలు రూపాయల నగదు అన్న సంతర్పణ కార్యక్రమానికి అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. గ్రామ పెద్దలు ఆ గ్రామ సర్పంచ్, నారాయణ, మాజీ సర్పంచ్, సూర్యనారాయణ , ఈ సందర్భంగా మాట్లాడుతూ కుబేర్ యాదవ్ అడిగిన వెంటనే అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక వితరణ చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా కుబేర్ యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి జాతరలో అన్నదానం కు సహాయం చేయడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. అదేవిధంగా మల్లెపల్లి గ్రామంలో శ్రీ కృష్ణ కళామందిరంలో శ్రీకృష్ణ విగ్రహం ప్రతిష్టించడానికి ఏకశిలా శ్రీకృష్ణుని విగ్రహం రూ.60,000 వేలు ఆర్థిక సాయంను అందిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా మల్లిపల్లి గ్రామం ప్రజలు పెద్దలు, కుబేర్ యాదవ్ వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలుగా ఉండాలని, వారిపైన చౌడేశ్వరి దేవి అమ్మవారి కృప ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొకవపల్లి చిక్కన్న, పెద్దకరియప్ప, చంద్రశేఖర, వెంకటేశులు, 20మంది ఆ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెండింగ్ డిఏలు, సరెండర్ లీవ్‌లను వెంటనే విడుదల చేయాలి



**-ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి రాము నాయక్**

అనంతపురము రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డిఏలు, సరెండర్లను సంక్రాంతి పండుగ సందర్భంగా కూటమి ప్రభుత్వము తక్షణమే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) జిల్లా అధ్యక్షుడు బి. గోపికృష్ణ , ప్రధాన కార్యదర్శి రాము నాయక్‌లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. శనివారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డిఏలు, ఒక సరెండర్ లీవ్ పెండింగ్ ఉండడంతో పాటు పోలీస్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, మూడు అడిషనల్ సరెండర్లు లీవ్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జిపిఎఫ్ ఖాతాల నుంచి అత్యవసరాలకు విత్ డ్రా చేసిన అమౌంటు కొన్ని నెలలు గడుస్తున్నా తమ ఖాతాలలో జమ కావడం లేదని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అందరూ మెడికల్, పిల్లల విద్యా అవసరాలకు కూడా ఇబ్బంది పడుతున్నారన్నారు. తక్షణమే తాము ఎంతో ప్రేమగా తెచ్చుకున్న కూటమి ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే పెండింగ్ లో ఉన్న డిఏలు, సరెండర్లు లీవ్ లను, పోలీస్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన అడిషనల్ సరెండర్లు లీవ్‌లను, జిపిఎఫ్ అమౌంటు ను వెంటనే వారి అకౌంట్లో జమ చేయాలని ముఖ్యమంత్రిని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో... పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసరాలు పంపిణీ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, తాగునీటి సరఫరా సిబ్బంది చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వారికి మాల మహానాడు ఆధ్వర్యంలో ఉచితంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నట్లు మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులకు, తాగునీటి సరఫరా సిబ్బందికి మాల మహానాడు ఆధ్వర్యంలో ఉచితంగా నిత్యావసర సరుకుల పంపిణీ క్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మోనాలిసా అధ్యక్షత వహించగా వజ్రకరూర్ ఎస్సై నాగ స్వామి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. వారి చేతుల మీదుగా పారిశుద్ధ కార్మికులకు, తాగునీటి సరఫరా సిబ్బందికి ఉచితంగా సరుకులను పంపిణీ చేశారు. పండుగకు అవసరమైన ఓలిగ రవ, కంది బేడలు, బెల్లం, వంట నూనె, మైదాపిండి తదితర సరుకులను మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మోనాలిసా, ఎస్సై నాగ స్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల మహానాడు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం హర్షనీయమని అతిథులు కొనియాడారు. బాల రామాంజనేయులు మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు, తాగునీటి సిబ్బంది సంక్రాంతి పండుగను సంతోషంగా చేసుకోవాలనే ఆలోచనతో సరుకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు, తాగునీటి సరఫరా సిబ్బందికి సరుకులను ఉచితంగా అందించి, తన వంతు తోడ్పాటు అందించడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ నాగ శంకర్, తాగునీటి సరఫరా సిబ్బంది రామాంజనేయులు, కొల్ల స్వామి దాసు, అల్లా బకాష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14న టెంకాయల వేలం



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని కరిడికొండ పంచాయతీ లోనో బాచుపల్లి గ్రామ సమీపంలోని 44వ జాతీయ రహదారి ప్రక్కన గల బాట సుంకమ్మ దేవాలయ ఆవరణలో ఈ నెల 14వ తేది సంక్రాంతి పర్వదినాన టెంకాయిల బహిరంగ వేలం నిర్వహిస్తున్నాట్లు బాచుపల్లి గ్రామ పెద్దలు శనివారం విలేకరుల కు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాట సుంకలమ్మ అలయంలో ఏడాది పాటు టెంకాయిల విక్రయాలు చేసుకునేందుకు ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ రోజు వేలం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహిరంగ టెంకాయిల వేలంలో ఆసక్తి ఉన్నవారు జనవరి 14వ తేది ఉదయం 11గంటల నుండి 12గంటలలోపు రూ.500లు చెల్లించి రసీదు పొందవలెను. వేలము దక్కించుకున్న వారు సదరు మొత్తంలో సగం మొత్తాన్ని చెల్లించి మిగిలిన మొత్తాన్ని ఫిబ్రవరి 14 వ తేది చెల్లించాలని వారు పేర్కొన్నారు. వేలం పాడిన వారు నిర్ణీత సమయానికి మిగిలిన మొత్తం చెల్లించని పక్షంలో వేలం రద్దు చేయబడుతుందన్నారు.

## భక్తులకు అందుబాటులో 104 సంచార వైద్య సేవలు

### ప్రతి నెల రెండో శనివారం భక్తులకు ఆరోగ్య పరీక్షలు : వైద్యాధికారి డాక్టర్ పివి అనికేత్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనార్థం వచ్చిన భక్తాదులకు ప్రతినెల రెండో శనివారం 104 సంచార వైద్య సేవలో భాగంగా పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ పి.వి అనికేత్ తెలిపారు. మండల పరిధిలోని పెన్నహోబిలంలో వైద్యాధికారి డాక్టర్ పివి అనికేత్ వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి శనివారం భక్తులకు వైద్య సేవలు అందించారు. సంచార వైద్య శిబిరానికి వచ్చిన బాధితులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. భక్తులు బిపి, షుగర్ తదితర పరీక్షలు చేయించుకోగా, వైద్య సిబ్బంది వారికి మందులను పంపిణీ చేశారు. వైద్యాధికారి డాక్టర్ పివి అనికేత్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు ప్రతి నెల రెండో శనివారం వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందు, సూపర్వైజర్ చౌడప్ప, ఏఎన్ఎం వరలక్ష్మి, ఆరోగ్య సహాయకులు నాగరాజు, ఎం ఎల్ హెచ్ పి చందన, డేటా ఎంట్రీ ఆపరేటర్ అంజలి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక క్షేత్రంలో పనిచేస్తున్న సంస్థలు, వ్యక్తుల మేలు కలయిక నేడు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనేక సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రలలో వివిధ ప్రాంతాల్లో, వివిధ రంగాల్లో సేవలందిస్తూ సమాజ ప్రగతికి చేయూతనందిస్తున్న...నిరంతరం సమాజ హితం కోసం శ్రమిస్తూ, సమాజ సేవలో తరిస్తున్న స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తుల ఆత్మీయ సంఘమిత్ర కార్యక్రమం ఆదివారం అనంతపురం పట్టణంలోని అనంత కన్వెన్షన్లో ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ( మీనాక్షమ్మ ఫౌండేషన్) రవి కాంత్ రమణ,, (ఎ.ఎఫ్ ఎకాలజీ సెంటర్ )మల్లారెడ్డి, (సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్)ఎస్.కె లెనిన్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు రెండు రాష్ట్రాల నుండి పాల్గొం టున్న సంస్థలు, వ్యక్తులు సామాజిక సేవలో తమ ఆనందాన్ని, అనుభవాలను, అనుభూతులను పంచుకుని... భవిష్యత్తులో సమాజ హితం కోసం ఒకరికొకరు చేయూతనందించు కుంటారని తెలిపారు.ఈనూతన సంవత్సరంలో.. నూతనో జత్సాహంతో సమాజ సేవలో ముందడుగేయడానికి జరుగుతున్న సంఘమిత్ర కార్యక్రమానికి మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నామని, మరికొంతమంది సమాజ సేవకులు, సంస్థలు రేపటి కార్యక్రమంలో పాలు పంచుకునేటట్లుగా సంఘమిత్ర సభ్యులు తెలిపారు.

# బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత వడ్డే ఓబన్న

## వడ్డే ఓబన్న జయంతి వేడుకలో ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** బలహీనవర్గాల హక్కుల కోసం పోరాటాలు సల్పిన స్ఫూర్తి ప్రదాత వడ్డే ఓబన్న అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలో ని తన స్వగృహంలో శనివారం ఆయన వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపాయిల తిరుగుబాటు, స్వాతంత్ర్య ఉద్యమం కంటే బ్రిటీష్ తెల్ల దొరలను గడగడ లాడించిన పోరాటవీరుడు ఎందరో వెనుకపడ్డ వర్గాలకు పోరాటపటిమను గుర్తుచేసిన మహనీయులు వడ్డే ఓబన్న అన్నారు. మరుగునపడ్డ అనేకమంది వీరులను సమాజానికి పరిచయం చేసి ఆయా సామాజిక వర్గాలు మరింత ముందడుగు వేయటానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. పోరాటయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించటానికి ముఖ్యమంత్రి అనుమతించడం హర్షించదగ్గ పరిణామమన్నారు. బ్రిటీష్ ప్రభుత్వ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా, దోపిడీ విధానాలకు నిరసనగా ఈ ప్రాంత విముక్తి కోసం పోరాడి అసువులు బాసిన వ్యక్తిని స్మరించుకునే అవకాశం దక్కడం గొప్ప అదృష్టం గా బావిస్తున్నానన్నారు. వడ్డే



ఓబన్న జయంతి ని అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంతో వడ్డెర్లకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు, గౌరవం లభించినట్లయిందన్నారు. బీసీ లను గుర్తించి ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియచేశారు.అంతకు ముందు వడ్డెర సంఘం నాయకుల తో కలిసి ఆయన కేక్ కట్ స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ సభ్యుల తో పాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఇంట్లో తిట్టారన్న బాధతో చెప్పాపెట్టకుండా వెళ్లిన నలుగురు పిల్లలు

**2 గంటలలో ట్రేస్ చేసి తల్లిదండ్రులకు అప్పగించిన డి.హీరేహాళ్ పోలీసులు.**

**రాయదుర్గం గ్రామీణ సీఐ కే.వెంకటరమణ పర్యవేక్షణలో బృందాలుగా ఏర్పడి బంధువులకు అప్పగించిన పోలీసులు**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని జాజరకల్లు గ్రామానికి చెందిన నలుగురు మైనర్ పిల్లలు శనివారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఇళ్ల నుండీ చెప్పాపెట్టకుండా వెళ్లిపోయారు. ఈ నలుగురు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. ఇరుగు పొరుగు ఇళ్లకు చెందిన వారు. నలుగురు మైనర్ పిల్లలు ఇళ్ల నుండీ చెప్పకుండా వెళ్లిపోయారని... వారి ఆచూకీ తెలియజేసి అప్పగించాలని జాజరకల్లుకు చెందిన అమ్రేష్ శనివారం ఉదయం 11:30 గంటలకు డి.హీరేహాళ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ దృష్టికి వెళ్లడంతో ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. పిల్లల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారు. రాయదుర్గం రూరల్ సి.ఐ వెంకటరమణ పర్యవేక్షణలో డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్ రెడ్డి, తన సిబ్బందితో బృందంగా వెళ్లి కర్నాటక రాష్ట్రం ఉలిగి గ్రామంలో ఉన్నట్లు గుర్తించి హ్యాండోవర్ చేసుకున్నారు. కౌన్సెలింగ్ నిర్వహించి అనంతరం ఆ నలుగురు మైనర్ పిల్లలను వారి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ నలుగురి పిల్లలలో ఇద్దరికి తల్లిదండ్రులు కూడా లేరు. కేవలం 2 గంటలలో పిల్లలను అప్పగించిన రాయదుర్గం రూరల్ సి.ఐ వెంకటరమణ పర్యవేక్షణలో డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్ రెడ్డి, ఆయన సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబులు అభినందించారు.

# గ్రామదేవతల ఊరి దేవరకు దున్నపోతులు సిద్ధం చేసుకున్న ఇరు గ్రామ ప్రజలు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం ముద్దలాపురం, కడధరకుంట గ్రామ ప్రజలు మధ్య చిచ్చురేపిన దున్నపోతు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశం అయిన సంగతి తెలిసిందే. దున్నపోతు కోసం 500మంది ముద్దులాపురం గ్రామ ప్రజలు ఏకంగా జిల్లా పోలీస్ కార్యాలయం ముందు దున్నపోతు కోసం ధర్నాకి దిగారు. విషయం తెలుసుకున్న పోలీస్ అధికారులు తలలు పట్టుకున్నారు, గ్రామాలలో ఊరు దేవర అయిపోయేంత వరకు, దున్నపోతును కూడేరు పోలీస్ స్టేషన్లో పోలీస్ సంరక్షణలో పెట్టారు, ఇరు గ్రామ ప్రజలు ఊరు దేవరకు ప్రత్యామ్నాయ దున్నపోతులను సిద్ధం చేసుకోనే పనిలో పడ్డారు. ఈ నేపథ్యంలో ముద్దలాపురం గ్రామ ప్రజలు శనివారం అనంతపురం సంతలో రూ.40వేలు వెచ్చించి దున్నపోతును కొన్నట్లు ముద్దులాపురం గ్రామ ప్రజలు తెలిపారు. కడధరకుంట గ్రామానికి చెందిన విశ్వనాథ్ తన ఇంటి దున్నపోతును గ్రామ ప్రజల కోసం ఊరుదేవరకు ఇస్తున్నట్లు తెలిపాడు. గ్రామంలో అందరూ సుఖశాంతులతో ఉండాలని, ఏ లాంటి దుష్టశక్తులు గ్రామంలోకి రాకుండా, ఉండేందుకు ఎలాంటి అంటువ్యాధులు, కలరా, మసూచి, మలేరియా రాకుండా ఉండేందుకు, గ్రామ దేవతలకు జంతువులను బలి ఇస్తారు ఇది గ్రామ ప్రజల నమ్మకం, ఇలాంటి గ్రామ ప్రజల మంచి కోసం జరిగే కార్యక్రమంను జిల్లా పోలీస్ కార్యాలయంలో ధర్నాకు కూర్చోవడం మండలానికి తలవంపులు అని మండల ప్రజలు వాపోతున్నారు, దేవర అయిపోయిన తర్వాత పోలీసులు వదిలి పెట్టే దున్నపోతు గ్రామాల మధ్య ఎలాంటి సమస్యలు తెచ్చిపెడుతుందో అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు, ఏది ఏమైనా ఇరు గ్రామాల ప్రజలు గ్రామదేవతల దేవరను సుఖ సంతోషాలతో చేసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన వీరుడు వడ్డే ఓబన్న

▸▸ మొదటి పేజీ తరువాయి

అలాంటి మహనీయుని జయంతి మహోత్సవాన్ని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు నిర్వహించుకుంటున్నమని, ఇందుకు చాలా గర్వంగా ఉందన్నారు. ఆయన స్ఫూర్తిగా తీసుకొని ఒక బాధ్యత గల పౌరులుగా రాష్ట్రానికి, దేశానికి పేద ప్రజలకు ఏం చేయొచ్చు అనేది ఆలోచించాలన్నారు. బీసీ వెల్ఫేర్ కింద ఆరు రకాల కార్పొరేషన్లు ఉన్నాయని, వాటన్నిటికీ ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక ఇచ్చిందని, దానిని జిల్లాలో కూడా అమలు చేస్తున్నామన్నారు. అందరూ బాగా చదువుకోవాలని, మంచి స్థాయిలో ఉద్యోగం సంపాదించాలని కోరుకున్నారు. వడ్డెర కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంద న్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వతంత్రోద్యమంలో వడ్డే ఓబన్న కీలకంగా పని చేశారని, బ్రిటిష్ వారు ఒక గ్రామాన్ని ఆక్రమించుకున్న సమయంలో అందరు కులస్తులతో కలిసి విరోచితంగా పోరాడారన్నారు. వడ్డే ఓబన్న జీవిత చరిత్ర గురించి భావితరాల పిల్లలు అందరికీ తెలియజేయాలన్నారు. అలాగే ఈరోజు లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కూడా జరుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి సుభాషిణి, జెడ్పి సీఈఓ రామచంద్రారెడ్డి, డ్వామా పీడీ సలీం భాష, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, వడ్డెర కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# 45వ డివిజన్ మున్సిపల్ కార్మికులకు పనిముట్లు అందజేసిన పొత్తూరు దినేష్ చౌదరి

**దినేష్ చౌదరిని అభినందించిన ఎమ్మెల్యే సోదరుడు దగ్గుపాటి ప్రతాప్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి నాయకుడు గంగారామ్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం 45వ డివిజన్ లో పనిచేసే మున్సిపల్ కార్మికులకు టిడిపి నాయకుడు పొత్తూరు దినేష్ చౌదరి పనిముట్లు



అందజేశారు. తన సొంత ఖర్చులతో పనిముట్లు కొనుగోలు చేసి వాటిని అందజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సోదరుడు దగ్గుపాటి ప్రతాప్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి నాయకులు గంగారాం చేతుల మీదుగా ఈ పనిముట్లను మున్సిపల్ కార్మికులకు అందించారు. ఈ సందర్భంగా దినేష్ చౌదరి మాట్లాడుతూ.. పనిముట్లు సరిగా లేక మున్సిపల్ కార్మికులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా తన సొంత ఖర్చులతో వీటిని అందించినట్లు తెలిపారు. మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఆయన అభిప్రాయపడ్డారు. దినేష్ చౌదరిని దగ్గుపాటి ప్రతాప్ తో పాటు బుగ్గయ్య చౌదరి, గంగారాం ప్రత్యేకంగా అభినందించారు. మున్సిపల్ కార్మికులకు మనం ఎంత సహాయం చేసినా తక్కువే అవుతుందని వారు అన్నారు. కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, టిడిపి నాయకులు రమణ, నరేంద్ర చౌదరి, దాడి శ్రీనివాస్ చౌదరి, కడ్డీల శీన, మహిళా నాయకురాలు చరిత తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందేలు, పేకాట ఆడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు...

## శింగనమల సీఐ కౌలుట్లయ్య



**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు శింగనమల నియోజకవర్గంలోని శింగనమల, నార్పల, గార్లదిన్నె మండలాలో ఎవరైనా ఎక్కడైనా కోడిపందేలు, పేకాట ఆడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని శింగనమల సీఐ కౌలుట్లయ్య పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడలు పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడిపందేలు, పేకాట నిర్వహుకులు, ఆడుతున్న వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూద పరమైన క్రీడలు కాకుండా సాంప్రదాయ ఆటలు ఆడుకోవాలని సీఐ సూచించారు. కోడీ పందేలు, పేకాట ఇలా ఏ జూద వ్యసనమైనా ప్రజల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమని తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా కోడి పందేలు నిర్వహించినా,పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కుపోయి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. శింగనమల,నార్పల, గార్లదిన్నె మండలాలో ఎక్కడైనా కోడిపందేలు ఆడినా, జూదం ఆడినా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి లేదా ఎస్సై,సీఐలకు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా చెన్నకేశవరెడ్డి ఎంపిక.



**పామిడి, మేజర్ న్యూస్ :** మండల వైసిపి అధినేత, ఇన్చార్జి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ అయిన కృత్రిమల పెమ్మక చెన్నకేశవరెడ్డిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శిగా ఎన్నికైనందుకు మండల వ్యాప్తంగా ఆపార్టీ శ్రేణులు, అభిమా నులు, కార్యకర్తలు సమరోత్సాహ పరితంత్రులై వారి ఆనందానికి అవధులు లేకుండా సంబరాలు అంబరాన్ని తాకేలా వేడుకలు చేసుకున్నా రు.ఆపార్టీలో ఎంతో చురుకైన నాయకుడుగా పార్టీ ఇన్చార్జిగా ఎవరికి ఎన్ని కష్టాలు నష్టాలు సమస్యలు వచ్చినా తనదైనశైలిలో స్పందించి పరిష్కరించే వ్యక్తిగా ఆపార్టీ శ్రేణుల మన్ననలు పొందారు.ఆపదవిని కల్పించినందుకు వ్యవస్థాపక అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికి, జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డికి, యంఎల్సీ శివరామిరెడ్డికి,నైరుతిరెడ్డికి ఆపార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేణులు కృతజ్ఞతలతో కూడిన ధన్యవాదాలు తెలిపారు.

# సెల్ ఫోన్ దొంగల అరెస్ట్ -మొబైల్, బైకు స్వాధీనం



**తాడిపత్రి మేజర్ న్యూస్:** సెల్ ఫోన్ దొంగలను తాడిపత్రి రూరల్ పోలీసులు నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల సమాచారం మేరకు బుధవారం రాత్రి అనంతపురం బైపాస్ రోడ్డు నందు హైవే వర్క్ చేస్తున్న మెగా కంపెనీకి చెందిన సునీల్ కుమార్ పాండే అనే వ్యక్తిపై నలుగురు వ్యక్తులు కలిసి రాళ్లతో దాడి చేసి సెల్ ఫోన్ దొంగిలించినట్లు తెలిపారు. ఈ దాడికి సంబంధించిన నలుగురు ముద్దాయిలు తాడిపత్రి రూరల్ పరిధిలోని ఆటోనగర్ ప్రాంతంలో శనివారం యూనికాన్ బైక్ పై వెళ్తుండగా వారిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ సిఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.వీరిలో ఇద్దరినీ కోర్టు కు హాజరు పరచగా, మరో ఇద్దరిని 'జువేనల్ ఇన్ కన్ఫ్లిక్ట్ విత్ లా' గా గుర్తించి జువేనల్ జస్టిస్ బోర్డు కి హాజరు అరిచినట్లు తెలిపారు.

# టీడీపీ సభ్యత్వ శాశ్వత సభ్యురాలిగా డా పత్తి హిమబిందు నమోదు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గత నెల రోజులకు పైగా జరుగుతున్న టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఒక లక్ష రూపాయలు చెల్లించి శాశ్వత సభ్యురాలిగా నియోజకవర్గంలోని మొట్ట మొదటి మహిళా నాయకురాలు అనంతపురం పార్లమెంట్ టీడీపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు తన పేరును నమోదు చేసుకోవడం జరిగింది.

## సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సాయి ట్రస్ట్ మరియు సంస్కార భారతి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పన్గళ రోడ్ లోని శిల్ప లేపాక్షి టౌన్ షిప్ నగర్ లో ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో మొదటి బహుమతి విజయవాణి రెండో బహుమతి శైలజ మూడవ బహుమతి అనిత గెలుచుకున్నారు. వీరికి లిఅదనపు న్యాయమూర్తి శివశంకర్ సతీమణి యశోదలి సంస్కార భారతి కార్యదర్శి లక్ష్మి శ్రీదేవి పద్మ సాయి ట్రస్ట్ రాఘవేంద్ర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా సమ్మేళనంలో అబ్బురపరిచిన విద్యార్థుల విన్యాసాలు



▸▸ మొదటి పేజీ తరువాయి

ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు క్రీడా విన్యాసాలు నిర్వహించారు. తిరిగి సాయంత్రం 4:30 గంటల నుంచి రాత్రి 7:00 వరకు పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. క్రీడా విన్యాసాలను, సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించడానికి పుట్టపర్తి పట్టణంతోపాటు సమీప గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో స్టేడియం కు విచ్చేశారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరతో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

మండలంలోని నొస్సం గ్రామంలో జన్మించారని ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి కుడి భుజంగా ఉంటూ సాయుధ పోరులో ఓబన్న సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారన్నారు. వడ్డె ఓబన్న గ్రామ రక్షకునిగా పనిచేశారని, రైతులపై అధిక పన్నులు విధించడం వలన బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పేద రైతులు గ్రామస్తుల హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి వడ్డె ఓబన్న అని అలాంటి గొప్ప వ్యక్తులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. వడ్డే ఓబన్న జీవితం అందరికీ ఆదర్శనీయమని ఎస్పీ తెలియజేశారు. ఎస్పీతో పాటు, ధర్మవరం డిఎస్పి శ్రీని వాసులు, ఎస్బిసిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, ఆర్ఐలు మహ్మద్ వలి, మహేష్, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో

### జల్లిపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు




**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం జల్లిపల్లి గ్రామంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ పయ్యావుల సీనప్ప సహకారంతో, జల్లిపల్లి గ్రామప్రజల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు జల్లిపల్లి గ్రామ ప్రజలు శనివారం తెలిపారు. 13వ తారీకు సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తు న్నట్లు, గెలిచిన వారికి, మూడు బహుమతులకు కలిపి 13 తులాల వెండి దీపాలు ఇస్తున్నట్లు తెలిపారు. 14వ తారీకు మంగళవారం ఉదయం 8 గంటలకు పురుషులకు పరుగు పందెం నిర్వహిస్తున్నట్లు, మొదటి బహుమతి రూ.3116లు రెండవ బహుమతి రూ.2116లు మూడవ బహుమతి రూ.1116లు ఇస్తున్నట్లు తెలిపార్ను అదే రోజు ఉదయం 9 గంటలకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు, గెలిచిన వారికి, మొదటి బహుమతి రూ.5116లు, రెండవ బహుమతి రూ.3116లు, మూడో బహుమతి రూ.2,226లు ఇస్తున్నట్లు తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం రెండు గంటలకు మహిళలకు కుర్చీ ఆటలు మొదటి బహుమతి రూ.1000లు రెండవ బహుమతి రూ.500లు ఇస్తున్నట్లు తెలిపార్ను మహిళలకు తాడాట, మొదటి బహుమతి వెయ్యి రూపాయలు రెండవ బహుమతి రూ.500లు 15వ తారీకు బుధవారం రాతిదూలం లాగు పోటీలు, మొదటి బహుమతి రూ.30000లు, రెండవ బహుమతి రూ.20000లు, మూడో బహుమతి రూ.10000లు ఇస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు బైక్ రైస్ యువకులక్ను మొదటి బహుమతి రూ,2000లు, రెండవ బహుమతి రూ.1000లు పలు కార్యక్రమాలు పయ్యావుల కేశవ బ్రదర్స్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు, అన్ని పోటీ కార్యక్రమాలకు భోజనాలు నిర్వహిస్తున్నట్లు జల్లిపల్లి గ్రామ ప్రజలు తెలిపారు.

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

### ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రజా వ్యతిరేక పాలన తరువాత రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం మండలం చదం గొల్లలదొడ్డి గ్రామంలో ఉపాధిహామీ నిధులతో నిర్మించిన సీసీ రహదారిని ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 తరువాత వైకాపా ప్రభుత్వంలో ఒక్క అభివృద్ధి కూడా నోచుకోలేదని స్వార్థ రాజకీయాలతోనే జగన్ ప్రభుత్వాన్ని నడిపారన్నారు. పేద, సాధల ఇబ్బందుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. 2024 వరకు కొనసాగిన దౌర్జన్య, దుష్ట పాలనకు 2024 ఎన్నికల్లో ప్రజలు ముగింపుపలికి ఎన్డీయే కూటమిలోని ప్రజా ప్రభుత్వాన్ని ఆహ్వానించారన్నారు. ఐదేళ్లలో నోచుకోని అభివృద్ధిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం శరవేగంగా పట్టాలెక్కిస్తోందన్నారు.ఒకే రోజు రికార్డ్ స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా 16వేల పైగా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారన్నారు.డిప్యూటీ ముఖ్యమంత్రి



పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో ఇది సాధ్యమైయ్యిందన్నారు. గ్రామాల్లో ప్రధానానంగా సీసీ రోడ్డులు వేయటానికి అనుమతులు ఇప్పించడం, వెను వెంటనే పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా రూ.16.41కోట్ల విలువైన 421 పనులు మంజూరు చేయగా ఇప్పటికే 80శాతం పూర్తి చేయడం సరికొత్త రికార్డని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ సుధాకర్ నాయక్ , జేఈ మునిస్వామి, ఎంపీడీవో కొండన్న, ఈవోపీఆర్డి మురళీకృష్ణ,టిడిపి మండల కన్వీనర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## జంతు ప్రేమికుడు జేసీ

### అశ్వంతో ఫోటో ఫోజులో జెసి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి, తాడిపత్రి ప్రజలే కాదు జంతువులంటే కూడా తనకు ప్రేమేనని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి రుజువు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం తన నివాసానికి దగ్గరలో రహదారిపై వెళ్తున్న అశ్వాన్ని జేసీ దగ్గకు తీసుకొని ప్రేమపంచారు.ఈ సంఘటన చూసిన జేసీ అభిమానులు, స్థానికులు వావ్ జెసి అని ఆశ్చర్యపోయారు.

## వైసీపీ జిల్లా సెక్రటరీగా కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి నియామకం



**హిందూపురం మేజర్ న్యూస్:** వైయస్సార్సీపి సత్య సాయి జిల్లా సెక్రటరీగా కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డిని ఎంపిక చేసినట్లు వైయస్సార్సీపి రాష్ట్ర కార్యాలయం నుండి బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గంలోని లేపాక్షి మండలం కోడిపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి వైసిపి ఆవిర్భావం నుండి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయానికి అనుగుణంగా తనదైన శైలిలో ఓ ప్రక్క పార్టీని బలోపేతం చేస్తూ మరో ప్రక్క ప్రజా సంక్షేమానికి తన వంతు కృషిచేసిన కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి ని పార్టీ అధిష్టానం గుర్తించి రెండవసారి జిల్లా కమిటీకి ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. గతంలో వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు, ప్రస్తుతం జిల్లా సెక్రెటరీ గా నియామకం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు ,అభిమానులు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని వైసీపీ కార్యాలయం లో స్థానిక పార్టీ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి కి శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించి జిల్లా కమిటీ లో సెక్రటరీగా నియమించడం చాలా సంతోష మని వైసిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి తనకు సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మాజీ మంత్రి జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఉషా శ్రీ చరణ్ కు, స్థానిక వైసిపి ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి నియోజకవర్గం నాయకులకు జిల్లా వైసీపీ సెక్రెటరీ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## వడ్డే ఓబన్న జయంతిని అధికారంగా నిర్వహించడం అభినందనీయం

### -ఏపి పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినంద నీయమని ఏపి పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు పేర్కొన్నారు. నగరంలోని జిల్లా కలెక్టరేట్‌లోని రెవిన్యూ భవన్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో పోతుల లక్ష్మినరసింహులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నరసింహులు మాట్లాడుతూ వడ్డెర్ల సమస్యల పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిత్తశుద్దితో ఉన్నదని, బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా అవకాశాలు కల్పించిన మహానాయకుడు మన నారా చంద్రబాబు నాయుడు అన్నారు.యువ పారిశ్రామిక వేత్తలుగా బీసీ యువతను నారా లోకేష్ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.

## జనరిక్ మెడికల్ స్టోర్లు,స్వయం ఉపాధి సబ్సిడి రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

### అనంతపురము రూరల్ ఎంపీడీవో పి.దివాకర్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** బీసీ,బ్రహ్మణ,కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ, ఇబీసీ కార్పొరేషన్ ద్వారా అనంతపురము రూరల్ మండలంలోని నిరుద్యోగ యువత,యువకులకు ప్రభుత్వ సబ్సిడి జనరిక్ మెడికల్ స్టోర్లు 07, స్వయం ఉపాధి సబ్సిడి రుణాలు 53యూనిట్లు, మొత్తం 60 యూనిట్లు మండలానికి మంజూరు అయ్యాయని ఎంపీడీవో పి.దివాకర్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అని గ్రామాల ప్రజలు సబ్సిడి రుణాల కోసం తమ గ్రామాల్లోని సచివాలయాలకు వెళ్లి డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా ఏపీవోబీఎంఎంఎస్ వెబ్‌సైట్‌లో ఈనెల 08 నుండి 16వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు. సబ్సిడి రుణాల కోసం ధరఖాస్తు చేసుకునే వారి వయస్సు 21 నుండి 60 సంవత్సరాల లోపు ఉండాలని, బీపీఎల్ కుటుంబ సభ్యులై ఉండాలని తెలిపారు. నిర్ణీత తేదీలల్లో ఆయా గ్రామ పంచాయితీల్లో అర్హులైన ప్రజలు తమ కుల ధృవీకరణ,డేట్‌బార్త్ సర్టిఫికెట్,రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, పాస్ పోర్టు సైజు ఫోటో,బ్యాంకు పాసుపుస్తకం, మొబైల్ నెంబరుతో సచివాయాలకు వెళ్లి ధరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

## బస్సు టికెట్లకు అధికంగా డబ్బు వసూళ్ల పై స్పెషల్ డ్రైవ్

### ప్రైవేట్ బస్సులపై ఎనిమిది కేసుల నమోదు

### జిల్లా ఉపరవాణా కమిషనర్ ఎం.వీర్రాజు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగా సందర్భంగా జిల్లాలో ప్రయాణికుల నుంచి అధిక ధరలకు బస్సు టికెట్లను అమ్ముతున్న ప్రైవేట్ బస్సుల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, అలాంటి బస్సులను సీజ్ చేస్తామని ఉప రవాణా కమిషనర్ ఎం వీర్రాజు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశానుసారం జనవరి 10 నుండి 18వ తేదీ వరకు, ప్రతిరోజు అధిక ధరలపై బస్సు టికెట్లు అమ్ముతున్న ప్రైవేటు బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 10వ తేదిన 8 బస్సులపై కేసులు నమోదుచేసినట్లు కమిషనర్ తెలిపారు.గత కొన్ని సంవత్సరాల నుండి అనంతపురం రవాణా శాఖ కార్యాలయంలో సీజ్ చేయబడి ఉన్న సుమారు 200 వాహనాలను జనవరి 29వ తేదీన వేలం వేయబడుతుందని కమిషనర్ తెలిపారు. సంబంధిత వాహన యజమానులు లేదా ఫైనాన్షియర్లు తగిన ఆధారాలతో రవాణా శాఖ కార్యాలయానికి జనవరి 27 లోగా వచ్చి, అపరాద రుసుము చెల్లించి మీ వాహనాలను రిలీజ్ చేసుకొని వెళ్లాలని ఆయన తెలిపారు.రవాణా సేవలు వాహన్ పోర్టల్లోకి మార్చబడిన తర్వాత మొదటిసారి క్వార్టర్లీ టాక్స్ కడుతున్న సందర్భంగా అందరూ ట్రాన్స్పోర్ట్ యజమానులు వారి వారి క్వార్టర్లీ ట్యాక్సును ఈనెల చివరి వరకు వేచి ఉండకుండా ముందుగానే కట్టాలని తెలిపారు. ఈ విషయమై ఎటువంటి సాంకేతిక సమస్యలకు గురైనచో వెంటనే జిల్లాలోని రవాణాశాఖ కార్యాలయాలలో ఉదయం 10:30 నుండి 1: 30 వరకు సంప్రదించవలసిందిగా కమిషనర్ వీర్రాజు తెలియజేశారు.

## వైసిపి జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్వీ నారాయణ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం చిన్నజలాలపురం గ్రామానికి చెందిన ఎన్ వీ నారాయణ ను వైఎస్ఆర్ సిపి జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ వీ నారాయణ మాట్లాడుతూ గతంలో అనంతపురం జిల్లా రైతు విభాగం అధ్యక్షులుగా తాను పనిచేయడం జరిగిందని తెలియజేశారు.ఇప్పుడు వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకున్నట్లు తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి,అనంతపురం వైఎస్ఆర్ సిపి జిల్లా నాయకులు ఆలూరు సాంబశివరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, సమన్వయకర్తయం. వీరాంజనేయులు, సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి లకు , వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలందరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, మోడ సుదర్శన్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కడప జోన్ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, కనేకల్ మండలానికి చెందిన తెలుగుదేశం నాయకులు మోడ సుదర్శన్ శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ఆధ్వర్యంలో లక్ష రూపాయల తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలు నమోదు చేస్తుందని ఇంకా ఎవరైనా సభ్యత్వం చేసుకోనటువంటి వారు ఉంటే తొందరగా చేసుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని పిలుపునిచ్చారు. అలాగే శాశ్వత సభ్యత్వ నమోదు కూడా తెలుగుదేశం నాయకులంతా ముందుకు వచ్చి త్వరగా చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నర్స నాయుడు, డి.ఆర్.సి మెంబెర్ కురుబ నారాయణ స్వామి, మూర్తి,రవి తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకావిష్కరణ కార్యక్రమం



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్ రచించిన ప్రజల ఐక్యతను దెబ్బతీసే విద్వేష రాజకీయాలు, అసమానతలు ఆర్థిక విధానాలు, రైతులను ముంచుతున్న పాలకుల విధానాలు అనే మూడు పుస్తకాలు శనివారం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సుదీర్ఘ కాలం ఉపాధ్యాయ ఉద్యమంలో యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకుడిగా పనిచేసిన మహమ్మద్ షఫీ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాంభూపాల్ రచించిన ఈ పుస్తకాలలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించిన అనేక విషయాలు భావి తరాలకు ఉపయోగపడే విలువైన సమాచారం ఉందన్నారు. ప్రస్తుత రాజకీయాలలో ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తున్న విధానాల గురించి సరళమైన పదాలతో అర్థమయ్యే విధంగా రాయడం మంచి విషయం అన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి జి ఎల్ నరసింహులు, నాయకులు జగన్మోహన్, బాబ్జాన్, ముస్తాక్, రామ్మోహన్ ఫాజిల్, రఫీ, ఉదయ్,నారాయణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

## జిల్లా వైసీపీ సెక్రటరీ తిప్పే రుద్రయ్యకు ఘన సన్మానం

హిందూపురం మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా వైసిపి సెక్రటరీగా ఎంపికైన హిందూపురం రూరల్ గొల్లపురం తిప్పే రుద్రయ్య కు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వైసిపి ఆవిర్భావం నుండి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,అధినేత జగన్ ఆశయానికి అనుగుణంగా ఓ ప్రక్క పార్టీని బలోపేతం చేస్తూ మరో ప్రక్క ప్రజా సంక్షేమానికి తన వంతు కృషిచేసిన గొల్లపురం తిప్పే రుద్రయ్య ని పార్టీ అధిష్టానం గుర్తించి జిల్లా కమిటీలో సెక్రటరీగా ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ పూల మాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని వైసీపీ కార్యాలయం లో పార్టీ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి కి తిప్పే రుద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కమిటీ లో సెక్రటరీగా నియమించడం చాలా సంతోష మని తనకు సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మాజీ మంత్రి జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఉషా శ్రీ చరణ్ కు, స్థానిక వైసిపి ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి నియోజకవర్గం నాయకులకు జిల్లా వైసీపీ సెక్రెటరీ తిప్పే రుద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు.



# రైతాంగంతోనే దేశ భవిష్యత్తు

### - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



తనకల్లు, మేజర్ న్యూస్ : దేశానికి పల్లె లే పట్టు కొమ్మలని, రైతు బాగుంటే దేశం బాగుంటుం దని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచే మినీ గోకులా లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని గోళ్ళవారి పల్లి, కోటూరులో నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్లను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రారంభించారు. ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలోకి నెట్టినప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఆరు నెలల్లోనే రాష్ట్ర అభివృద్ధి దశగా సాగుతున్నదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ ద్వారా గ్రామాలలో నిజంగానే పండగ వాతావరణం వచ్చిందన్నారు. పింఛన్లు, జీతాలు సకాలంలో చెల్లించడం, రోడ్ల మరమ్మత్తుల కోసం మండలం లో దాదాపుగా 18 కోట్ల 50 లక్షల రూపాయలు ఖర్చు చేశామన్నారు. అంతే కాకుండా మన నియోజకవర్గానికి అత్యధికంగా మినీ గోకులం షెడ్లు మంజూరు చేశామన్నారు. తనకల్లు మండలానికి 53 షెడ్లు మంజూరు కాగా, 23 షెడ్లు పూర్తి గాక ఇంకా 30 షెడ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. వెంటనే మరి కొన్ని మినీ గోకులం షెడ్లు మంజూరు చేస్తామన్నారు. మన మండలం లో ఎస్సీ, ఎస్టీ కాలనీలు అత్యధికంగా ఉన్నాయని వాటిలో మౌలిక వసతుల కోసం ఏపీడి రమేష్ బాబు నివేదికలు తయారు చేయమనగా, మౌలిక వసతుల కోసం 30 కోట్ల రూపాయలు అంచనా వేసి ఇచ్చారు. ఇందులో ముఖ్యంగా విద్యుత్తు అవసరాల కోసం 3 కోట్ల 20 లక్షల రూపాయలు విద్యుత్ అధికారులతో మాట్లాడి మంజూరు చేయడం జరిగిందన్నారు. పాడి పశువుల అభివృద్ధి కోసం రైతులకు పశువర్ధక శాఖ, బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం మంజూరుకు కృషి చేయాలని డాక్టర్ హరినాథ్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శోభా సువర్ణమ్మ, టిడిపి మాజీ మండల కన్వీనర్ రాజారెడ్డి, ఏపీడి రమేష్ బాబు, ఎంపీడీవో పూల రెడ్డప్ప, ఏపీవో మరియమ్మ, ఏపీఎం జయంతి, విద్యుత్ అయి శ్రీకాంత్, అంగన్వాడి సూపర్వైజర్ జయమ్మ, మాజీ జెడ్పిటిసి రవీంద్ర, సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, టిడిపి ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, తెలుగు యువత మండల అధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్, బూతు కన్వీనర్ పీజీ మల్లికార్జున, మాజీ సర్పంచ్ గోవిందు, ఉత్తన్న నాయక్, మాజీ ఎంపీటీసీ రెడ్డప్ప రెడ్డి, శ్రీధర్ రెడ్డి రామిరెడ్డి, వెంకటరెడ్డి, వాల్మీకి జిల్లా అధ్యక్షుడు అశోక్, మైనార్టీ నాయకులు దస్తగిరి, యువ నాయకుడు తోట కిషోర్, రామాంజులు రెడ్డి, ఎస్సీ సెల్ చిన్నప్ప, కుళ్లాయప్ప, చంద్రప్ప రమణ, తదితరులు పాల్గొన్నారు.

# గోకులాలు రైతులకు ఎంతో ఉపయోగం



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :గోకులాలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఎంపీడీవో అంజనప్ప తెలిపారు. గోకులాలు రైతుల పశుపోషకులకు చేయూత అందించేందుకు, పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు 2018 లో తెలుగుదేశం ప్రభుత్వం మినీ గోకులాలను ప్రారంభించింది. కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమ పై ప్రత్యేక దృష్టి పెట్టి మినీ గోకులాల నిర్మాణాల కు పచ్చజెండా ఊపింది. పశుపోషకులకు 90 శాతం, జీవాలు, కోళ్ల పెంపకం దారులకు 70 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో పాడి పరిశ్రమకు పూర్వ వైభవం వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో అన్ని రంగాలతో పాటు పాడిపరిశ్రమ కూడా దెబ్బతింది. గతంలో టీడీపీ ప్రభుత్వం తెచ్చిన మినీ గోకులాలను జగన్ సర్కార్ నుంచి సరైన ప్రోత్సా హం లేక పశుపోష కులు, జీవాల పెంపకందారులు తీవ్ర అవస్థలు పడ్డారు. కూటమి ప్రభుత్వం అన్నదాతల సమ స్యలతో పాటు పశు పోషకులు, కోళ్ల రైతుల కష్టాలను తీర్చేందుకు మినీ గోకులాలను మళ్లీ అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. గోకులాలు 90 శాతం ఉపాధి హామీ పథకం నిధులు, 10 శాతం లబ్ధిదారులు భరించాల్సి ఉం టుంది. మండలానికి 38 మినీ గోకులాలు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపీవో చంద్రశేఖర్, బిజెపి మండల అధ్యక్షుడు షేక్ బాబ్జాన్, మాజీ మండల అధ్యక్షుడు కసెట్టి రామ్మోహన్, గురువు రెడ్డి, గంగిరెడ్డి గ్రామ స్తులు పాల్గొన్నారు.

## లేపాక్షి మండల వైసిపి కన్వీనర్ నిసార్‌కు ఘన సన్మానం



హిందూపురం మేజర్ న్యూస్: లేపాక్షి మండలం వైసిపి కన్వీనర్ గా ఎంపికైన సయ్యద్ నిసార్ కు స్థానిక వైసీపీ కార్యాలయం లో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వైసిపి ఆవిర్భావం నుండి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,అధినేత జగన్ ఆశయానికి అనుగుణంగా ఓ ప్రక్క పార్టీని బలోపేతం చేస్తూ మరో ప్రక్క ప్రజా సంక్షేమానికి తన వంతు కృషిచేసిన లేపాక్షి సయ్యద్ నిసార్ ని పార్టీ అధిష్టానం గుర్తించి వైసీపీ కన్వీనర్ గా ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని వైసీపీ కార్యాలయం లో స్థానిక పార్టీ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి కి నిసార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నిసార్ మాట్లాడుతూ తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించి లేపాక్షి మండలం కన్వీనర్ గా ఎంపిక చేయడం చాలా సంతోషమని తనకు సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మాజీ మంత్రి జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఉషా శ్రీ చరణ్ కు,నియోజకవర్గం నాయకులకు లేపాక్షి మండలం వైసిపి కన్వీనర్ సయ్యద్ నిసార్ కృతజ్ఞతలు తెలిపారు.

## వైసిపి కన్వీనర్ రాముకు ఘన సన్మానం..

హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండలం వైసిపి కన్వీనర్ గా రెండోసారి ఎంపికైన సంతే బిదనూర్ రాముకు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వైసిపి ఆవిర్భావం నుండి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,అధినేత జగన్ ఆశయానికి అనుగుణంగా ఓ ప్రక్క పార్టీని బలోపేతం చేస్తూ మరో ప్రక్క ప్రజా సంక్షేమానికి తన వంతు కృషిచేసిన సంతేబిదనూర్ రాముని పార్టీ అధిష్టానం గుర్తించి రెండోసారి రూరల్ వైసీపీ కన్వీనర్ గా ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని వైసీపీ కార్యాలయం లో స్థానిక పార్టీ ఇంచార్జ్ దీపికావేణు రెడ్డి కి రాము కృతజ్ఞతలు తెలిపారు, తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించి రెండోసారి కన్వీనర్ గా ఎంపిక చేయడం చాలా సంతోషమని తనకు సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మాజీ మంత్రి జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఉషా శ్రీ చరణ్ కు,నియోజకవర్గం నాయకులకు హిందూపురం రూరల్ వైసిపి కన్వీనర్ రాము కృతజ్ఞతలు తెలిపారు.



# వడ్డే ఓబన్న ఆశయాలను కొనసాగిద్దాం



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య సమరయోదుడు వడ్డే ఓబన్న ఆశయాలను కొనసాగిద్దామని వడ్డెరసంఘం నాయకులు కొనియాడారు. వడ్డీ ఓబన్న జయంతి సందర్భంగా స్థానిక కాలేజ్సర్కిల్లో కేక్కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే విధంగా జీఓ విడుదల చేసినకూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి ఎన్నో పోరాటాలను స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసినవ్యక్తి వడ్డే ఓబన్న అన్నారు. దేశ ప్రజల కోసం స్వాతంత్ర్యం కోసం వడ్డే ఓబన్న చేసిన త్యాగాలను మరువలేనివన్నారు. ధర్మవరం నుండి పుట్టపర్తి వెళ్లే మార్గమధ్యలో నూతనంగా నిర్మించబడిన కాలనీలకు వడ్డే ఓబన్న నామకరణం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెరసం ఘం నాయకులు తోపుదుర్తి వెంకట రముడు ,మురళి, రంగప్ప, పల్లపు రవీంద్ర, జైముతక రమణ, పల్లపు శివశంకర్,శంకర, దేరంగులఅంజి, తోపుదుర్తి వెంకటరాముడు, సూరీడు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వడ్డెర జాతి ముద్దుబిడ్డ రేనాటి వీరుడు స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను గోరంట్ల మండల వడ్డెర సంఘం నాయకుడు జెరిపిటి సురేంద్ర, డీలర్ (గుమ్మయ్య గారి పల్లి) ప్రముఖ న్యాయవాది ఎస్ఆర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ ఆంజనేయులు సురేంద్ర మాట్లాడుతూ వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలకుల దౌజన్యలను ఎదురించి బ్రిటిష్ సైన్యాన్ని మట్టికరిపించి భారతీయులకు రక్షణగా నిలిచిన పోరాట వీరుడు వారు కొనియాడారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వడ్డే ఓబన్న జయంతి జీఓ కోసం కృషి చేసిన రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ ప్రసాద్, జిల్లా నాయకులు శిరగవాండ్లపల్లి రామంజి, పల్లపు మహేష్, చలపతి, నాగప్ప, స్టూడెంట్ యూనియన్ నాయకుడు చంద్ర, జర్నలిస్ట్ జెరిపిటి గంగాధర్, లోకేష్ తో పాటు పెద్దఎత్తున వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

# ఎల్ఈడి బల్బులతో వెలిగిపోనున్న ముత్యాలమ్మపల్లి గ్రామం

**పరిటాల కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపిన ముత్యాలంపల్లి గ్రామస్తులు...**



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని ముత్యాలంపల్లి గ్రామం ఎల్ఈడి బల్బులతో వెలగనుంది అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సోదరుడు ధర్మవరపు మురళి పేర్కొన్నారు. ముత్యాలంపల్లి గ్రామంలో పరిటాల సునీత , పరిటాల శ్రీరామ్ కీర్తిశేషులు ధర్మవరపు కొండన్న తనయుడు ధర్మవరం మురళి ఊరు బయట నుంచి ముత్యాలమ్మ గుడి వరకు ప్రతి 30 మీటర్లకు ఒక పోలు చొప్పున 35కరెంట్ ఫోల్లు 40 ఎల్ఈడి బల్బులు 250 వ్యాట్ బల్బులు ఇవ్వడం జరిగినది. వీటిని సంక్రాంతి పండుగ లోపల అమర్చాలని ధర్మవరపు మురళి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ముత్యాలమ్మ గ్రామాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్ , తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్ నాయుడ్ను, స్థానిక ఎంపీటీసీ శ్రీనివాసుల్ను, బైటీని ప్రసాద్ మరియు స్థానిక ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమర యోధుడు,వడ్డె ఓబన్న జయంతి అధికారికంగ ఘనంగ నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో, ఆదివారం ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం ఆధ్వర్యంలో కన్వీనర్ సిద్దలింగప్ప, మాజి జెడ్పిటిసి వెంకటరాముడు, హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్,వడ్డెర సోదరుల సమక్షంలో, ఇంచార్జ్ ఎంపిడిఓ నరేంద్రకుమార్ వడ్డె ఓబన్న జయంతి వేడుకలను జరిపారు,వడ్డె ఓబన్న చిత్ర పటానికి పూల మాల వేసి,నివాళులు అర్పించారు. ఎంపిడీఓ నరేంద్రకుమార్ మాట్లాడుతు ఒడ్డే ఓబన్న జయంతిని అధికారికంగ నిర్వహించేలా సియం చంద్రబాబు జీఓ విడుదల చేసారని, అందులో భాగంగానే నేడు ఒడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వ కార్యాలయంలో జరిపామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మికి కార్పోరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మాగెచేరువు సర్పంచ్ నరసింహులు, వడ్డెర సంఘం అద్యక్షులు మోహన, సోమందేపల్లి పట్టణ అద్యక్షులు వడ్డే సూరి,వడ్డె శ్రీనివాసులు, శివప్ప, బాలు, పూజారి మురళి, డివీ ఆనంద, శివశంకర యాదర్, బాబయ్య, శివప్ప,సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

**రేనాటి వీరుడి ఘనత ఎప్పటికీ మరువలేం**

**వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా వడ్డే సోదరులు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు బత్తలపల్లి మండల కేంద్రంలో వడ్డె సోదరులు ఘనంగా నిర్వహించారు. అనంతరం వడ్డే ఓబన్న వీరత్వాన్ని వడ్డెర సోదరులు కొనియాడారు చరిత్రలో వడ్డే ఓబన్న వీరత్వం గురించి మరిచిపోలేమని ఆయన పోరాట ప్రతిమ ప్రతి ఒక్క వడ్డెర సోదరులు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేరంగుల ప్రతాప్, గోగుల మూర్తి ,గోగుల బొజ్జప్ప ,గోగుల శంకర్, రాజు ,తిరుపతయ్య, రామంజి ,చంటి ,అశోక్ ,రాజా ,ప్రశాంత్ అంజి ,రమేష్ ,నరేష్ ,బండల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాస్కెట్బాల్ పోటీలకు ధర్మవరం విద్యార్థిని ఎంపిక



**ధర్మవరం మేజర్ న్యూస్:** జాతీయ స్థాయిలో ఈ నెల 14వ తేదీనుంచి 19వతేదీ వరకు చెన్నైలో జరిగే అండర్-17 బాలికల ఎస్టీఎఫ్ నేషనల్ గేమ్స్ లో పాల్గొనేందుకు రాష్ట్ర బాలికలజట్టుకు ధర్మవరంకు చెందిన కిరణ్మయి ఎంపికైందని జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఈ విద్యార్థిని కిరణ్మయిను శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ధర్మాంబ బాస్కెట్బాల్ అసోషియేషన్ పట్టణ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి,, కార్యదర్శి వాయల్పాడు హిదయుల్లా, కోచ్ సం జయ్లు అభినందించారు. జాతీయ స్థాయిలో రాష్ట్ర జట్టులో స్థాయిలో రాణించి ధర్మవరంకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## వైకాపా ధర్మవరం నియోజకవర్గ జనరల్ సెక్రటరీగా కోటి సురేష్ నియామకం



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గం వైయస్సార్సీపి జనరల్ సెక్రటరీగా బత్తలపల్లి కోటి సురేష్ కుమార్ ను నియమిస్తున్నట్లు శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి నియమితులైనట్లు తెలిపారు. అనంతరం కోటీ సురేష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఈ అవకాశం ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధర్మవరం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతను విస్మరించకుండా పార్టీ కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కోటి సురేష్ కు పలువురు అభినందనలు తెలియజేశారు.

## అలరించిన అన్నమయ్య త్యాగరాజ కీర్తనల నాట్యం



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** వైకుంఠ ఏకాదశిసందర్భంగా శుక్రవారం రాత్రి లలిత నాట్యకళానికేతన్ విద్యార్థినిలు చేసిన అన్నమయ్య త్యాగరాజ కీర్తనల నాట్యం పలువురిని అబ్బురపరిచాయి. కళానికేతన్ గురువులు బాబూబాలాజీ,కమలాబాలాజీ శిష్యబృందం కొత్తపేట వెంకటేశ్వరస్వామి ఆలయం లో నాట్యప్రదర్శన చేశారు. అన్నమయ్య త్యాగరాజకీర్తనల నాట్యం, వినాయకను బితి, శివతాండవం, కోలాటం, కుంభజ్యోతి నాట్యం ప్రదర్శించారు. దీంతో పలువురిని తన్మయం చేశాయి.

# ఫ్యామిలీ ఫిజీషియన్ లబ్ధిదారుల వివరాలు తనిఖీ



నల్లమాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న దివ్యాంగ పింఛన్లు, డాక్టర్ల బృందం చేత శనివారం వైద్య అధికారుల బృందం జిల్లా వైద్యాధికారిని పై రోజా బేగం మండలంలోని ఎర్రవంకపల్లి గ్రామం లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న సేవల ల్యాబ్ లో రక్త పరీక్షల నిర్వహణ, రికార్డుల పరిశీలన, వ్యాక్సిన్ రూమ్, వార్డును తనిఖీ చేసి అడిగి ప్రజలకు ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఎర్రవంకపల్లిలో ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వెళ్లి ఇంటింటా తిరిగి దివ్యాంగుల పెన్షన్లు పొందుతున్న వారిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఘనే నాయక్, సి హెచ్ ఓ రామాంజనేయులు, ఎంపిహెచ్ఎస్ మహబూబ్ బాషా, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ఉపాధ్యక్షుడిగా డాక్టర్ శివప్రసాద్..



రొళ్ల మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా మడకశిర నియోజకవర్గం రొళ్ల మండలానికి చెందిన డాక్టర్ శివ ప్రసాద్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సత్యసాయి జిల్లాలో వైసీపీ పార్టీ బలోపేతానికి తన శాయశక్తుల కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

# గొర్రెల షెడ్డు ప్రారంభోత్సవం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కల్యం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన గొర్రెల షెడ్డు నిర్మాణం ప్రారంభోత్సవం శనివారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ సీనియర్ నాయకుడు కల్యం తిప్పేస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా తిప్పేస్వామి మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరం ఉన్న కల్యం గ్రామాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. అంతేకాకుండా గ్రామంలో అభివృద్ధి పనులకు బాటలు వేస్తూ ముందుకు సాగుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది నరసన్న, టీడీపీ నాయకులు బంకు పరమేశ్వర, మాజీ సర్పంచ్ పరమేశ్వర, ఉపాధి హామీ క్షేత్రస్థాయి సహాయకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో శనివారం స్వాతంత్ర సమర యోధుడు వడ్డే. ఓబన్న జయంతి కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్ర పండుగ గుర్తించినందుకు, వడ్డెర కులస్తులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వడ్డెర్లకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పిస్తూ, వడ్డెర ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగ గుర్తించడం ఆనందదా యకమని తెలిపారు. అనంతరం, వడ్డెర సోదరులు, తెలుగు దేశం నాయకులు వడ్డెర ఓబన్న గురించి వివరించారు, అంతకుముందు తాసిల్దార్, అనంత చారి, ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో, ఎంపీపీ, తుమ్మల పర్వీన్ షామీర్ భాష, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, తన సిబ్బందితో కలిసి ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, ఎంపీటీసీ శ్రీనివాసులు, నిజాం, వడ్డెర కులస్తులు, దిగువపల్లి అంజన్నప్ప, సుధాకర, ఆర్ఎంపీ కిష్టప్ప, కుంచపు శ్రీనివాసులు, ఉత్తప్ప, ఆంజనేయులు, రమణ, మస్తానమ్మ, తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమతో ఆర్థికాభివృద్ధి

## – తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి



పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని గ్రామీణ ప్రాంత రైతులు పాడిపరిశ్రమతోనే ఆర్థికాభివృద్ధి సాధించ వచ్చునని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని 19 పంచాయతీ లకు 48 మిని గోకులాలు మంజూరు కాగా 10 గోకుల షెడ్లు పూర్తి కావడంతో పల్లె పండుగలో భాగంగా శనివారం ప్రారంభించరన్నారు. రైతులకు పాడి పరిశ్రమ చేదోడు వాదోడుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పీడీఓ తేజోత్స్న, ఈఓఆర్డీ డీఆర్ కృష్ణకుమార్, వైస్ ఎంపీపీ కాయల మహేష్, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకరౌచౌదరి, మాజీ ఎంపీటీసీ జింకల సం జీవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గోకులం షెడ్డుల ప్రారంభోత్సవ కార్యక్రమం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా శనివారం పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా పూర్తి అయినా గోకులం షెడ్డుల ప్రారంభోత్సవాలు మండల తెదేపా నాయకులు, అధికారుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశానుసారం మండల కన్వీనర్ సీఎం కొండయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, మండల నాయకులు కటారుపల్లి క్రాస్ నందు గోకులం షెడ్డు ,గాండ్లపెంట నందు కోళ్ల ఫారం షెడ్డు, నల్లగుట్ట తాండ నందు గోకులం షెడ్డులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, జనసేన మండల కన్వీనర్ రవి నాయక్ ,సర్పంచ్ శివప్ప నాయుడు బూత్ కన్వీనర్ నరసింహులు (చిన్నో డు), రామాంజనేయులు రెడ్డి, దాసిరెడ్డి, బూత్ కన్వీనర్ బోర్వేల్స్ రవి, అక్రమ్ భాష ,దొనికొండ ఆనంద్, ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, ఏపీఓ మంజునాథ్, ఈసీ సుబ్బారెడ్డి, పశువైద్యాధికారి చెన్నకేశవ నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ జగదీష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు నాయక్ ,ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, గోకులం షెడ్ నిర్మాణ దారుడు కావేటి. రాము తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

## – కదిరి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ షానవాజ్



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ ప్రాంతంలో శనివారం వేరుశనగ పంటను కాంగ్రెస్ పార్టీ కదిరి అసెంబ్లీ ఇంచార్జ్ కె ఎస్ షానవాజ్ పరిశీలించారు. రైతులు, రైతు కూలీలు సమస్యలను తెలుసుకోవడం జరిగింది జరిగింది. షానవాజ్ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో కురిసిన అకాల వర్షాల కారణంగా వేరుశనగ పంటలో తీవ్రమైన గడ్డి వచ్చిందని గడ్డిని తొలగించడానికి చాలా ఖర్చు వస్తూ ఉందని, ఖర్చు భరించలేక చాలా మంది రైతులు వేరుశనగ పంటలను వదిలేశారని, కొంత మంది రైతులు నష్టాలను భరిస్తూ పంటను కొనసాగిస్తున్నారని పంట పూర్తయిన తర్వాత లాభాలను ఆర్జించే అంత దిగుబడి రావడం లేదని రైతులు తమ యొక్క బాధను వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. అదే విధంగా రైతు కూలీలు కూడా తమతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం తీసుకువచ్చిన పనికి ఆహార పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం సరిగా అమలు చేయడం లేదన్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి పని దినాలు కొనసాగించకుండా వాటిని తగ్గిం చివేశారని దినసరి కూలీ కూడా పెంచ లేదని ఒక నెలలో పది రోజులు మాత్రమే రైతుల వద్ద నుంచి కూలి పని దొరుకుతుందని మిగతా రోజులు ఇంటి వద్దనే ఖాళీగా ఉండవలసి వస్తోందని మరి ఇలాంటి పరిస్థితుల్లో పనికి ఆహార పథకాన్ని సరిగా అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం మమ్మల్ని తీవ్రంగా ఇబ్బంది పడుతుందని తమ యొక్క బాధను వ్యక్తం చేశారన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం అందించాలని, అదేవిధంగా రైతు కూలీలకు పనికి ఆహార పథకం యొక్క పని దినాలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అల్లా బకాష్, జిల్లా కార్యదర్శి జైనుల్లా, రూరల్ అధ్యక్షుడు నాగేంద్ర, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు జబీబుల్లా, వినీత్, చంద్ర నాయక్, వెంకటరమణ, మైను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వతంత్ర సమర యోధులు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రఘునాథ్ గుప్తా నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి విచ్చేసి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయం. ఆయన జీవితం అందరికీ ఆదర్శమన్నారు. వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి ప్రధాన సహచరునిగా బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా చేసిన పోరాటం చాలా ప్రాముఖ్యమైనదన్నారు. తహసిల్దార్ రవికుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, వీఆర్వో నీలకంఠారెడ్డి, కార్యాలయ సిబ్బంది, బాలాజీ, అంజి, రమణ, రవి, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం ప్రారంభం

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని 44వ జాతీయ రహదారి పక్కన గల అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది. దీక్ష తీసుకున్న భక్తులకు మధ్యాహ్నం 45రోజుల పాటు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించను న్నట్లు శివదీక్షా భక్తులు పేర్కొన్నారు. మండలంతో పాటు ఇతర ప్రాంతాల దీక్షా భక్తులు ఈ అన్నదాన కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



# మురడిలో గొర్రెల షెడ్డు ప్రారంభోత్సవం

## – పాల్గొన్న ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మురడి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మం జూరైన గొర్రెల షెడ్డు నిర్మాణం పూర్తి కావడంతో శనివారం స్థానిక తెదేపా నాయకుడు, ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర ఆధ్వర్యం లో ప్రారంభించారు. అనంతరం గంగాధర మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి దిశగా గోకులం షెడ్డు నిర్మాణాలు చేపట్టడం అభివృద్ధి దాయక విషయం అన్నారు. గ్రామాలలో ఎంతో ఉపయోగకరమైన గొర్రెల షెడ్డు నిర్మాణం చేపట్టడంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందినీయమన్నారు. ఆ దిశగా గ్రామాలలో చిన్న సన్న కారు రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది శ్రీనివాసులు, టీడీపీ నాయకులు నాగయ్య, డీలర్ చన్న వీర, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేనాటి స్వాతంత్ర్య సమర వీరుడు వడ్డే ఓబన్న జయంతి



తాడిమర్రి. మేజర్ న్యూస్ తాడిమరి మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో అధికారికంగా స్వాతంత్ర సమరయోధులు ఉంటే ఓబన్న రెండు ఒకటి ఎనిమిది జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రంగారావు మొదటగా వడ్డే ఓమన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుజాతి స్వతంత్ర సమరంలో మొట్టమొదటి వడ్డెర పోరాట యోధుడు రేనాటి స్వతంత్ర సమర వీరుడు వడ్డే ఓబన్నని ఆయన పోరాటం గర్వించదగ్గదని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కండక్టర్ చలపతి, బిజెపి మండల అధ్యక్షుడు దేవర రామ్మోహన్ ,హనుమంతు, లక్ష్మన్న, హరినాథ్ ,రమణయ్య ,ప్రసాద్ పాల్గొన్నారు.

# కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో త్వరలో చెక్ పోస్టుల ఏర్పాటు

## – ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలిస్తే కఠిన చర్యలు : ఆర్డీవో, డిఎస్పి

**అగళి మేజర్ న్యూస్:** మండలంలోని సువర్ణముఖి వంకలో ప్రకృతి సహజ సిద్ధమైన ఇసుకను దళారులు ఉచిత ఇసుకను అక్రమంగా ఇతర రాష్ట్రం కర్ణాటక కు కొందరు అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం రావడంతో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడానికి కొన్ని ప్రాంతాలను శనివారం ఆర్డిఓ ఆనంద్ కుమార్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని నందరాజన పల్లి గ్రామము , కదిరేపల్లి గ్రామాల వద్ద త్వరలో 2 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి సీసీ కెమెరాల నిఘాలో నిరంతరం అధికారులు పనిచేస్తూ అక్రమ రవాణాను అరికట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ప్రభుత్వం కొత్తగా పక్కా ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తే ఇల్లు నిర్మించుకోవడానికి ఉచిత ఇసుక దొరకడం కష్టమవుతున్న తరుణంలో అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కావున సువర్ణముఖి వంకలో ఎక్కడైనా



జెసిబి లతో ఇసుక అక్రమ తవ్వకాలు, కర్ణాటక కు రవాణా జరుగుతుం టే పోలీసులకు గ్రామ ప్రజలు సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు. అనధికారికంగా ఇసుక డంప్లను,నిల్వ ఉంచిన ఉచిత ఇసుకను అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారిపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ కుమార్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, సిఐ రాజ్ కుమార్, ఎస్సై వీరేష్, తహసిల్దార్ సుబ్బారావు, ఆర్ఐ చంద్రశేఖర రావు, వీఆర్వో నరసింహమూర్తి పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి మినీ గోకులాలు ఏర్పాటు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి వారిని ఆర్థికంగా ఆదుకోవడం కోసమే మినీ గోకులా లు ఏర్పాటు చేసి రైతులకు చేదోడునం దిస్తున్నట్లు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆమె శనివారం పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి జగరాజుపల్లి బత్తలపల్లి గ్రామాల్లో మినీ గోకులాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండగ గోకులాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం కింద 12,500 మినీ గోకులాలను మంజూరు చేస్తే వాటిలో పుట్టపర్తి మండలంలో 300 మినీ గోకులాలను మంజూరు చేశామని తెలిపారు. అనంతరం పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో అభివృద్ధి చేసింది ఏమీ లేదని కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెడపల్లి మండల కన్వీనర్ విజయ్ కుమార్,శ్రీరామ నాయక్, శ్రీరమి రెడ్డి, పుల్లప్ప, బొమ్మయ్య, శివప్ప, కుళ్లాయప్ప, జగరాజుపల్లి వనం కృష్ణారెడ్డి, వైకుంఠ, బుగ్గ పల్లి నాగరాజు,బత్తలపల్లి నాయకులు మహేష్, శ్రీనివాసులు, బాలు నాయక్, పాల్గొన్నారు.

## మహిళా కండక్టర్ లక్ష్మీనరసమ్మ నిజాయతీ

కదిరి, మేజర్ న్యూస్: కదిరి నుంచి హిందూపురం పల్లెవెలుగు సర్వీసులో కదిరి పట్టణంలో ప్రసాద్ అనే ప్రయాణికుడు బస్సు ఎక్కాడు. రాచపల్లి లో దిగుతూ తన విలువైన పర్సు, సెల్ ఫోన్ ను మరచి పోయి దిగారు. ఈ వస్తువులను గమనించిన కండక్టరు లక్ష్మీనరసమ్మ సెల్ ఫోన్, పర్సును స్వాధీనం చేసుకొని, తదుపరి సెల్ కు ఫోన్ చేసిన ప్రసాద్ కు వివరాలు తెలుసుకున్నారు. పర్సులో



వున్న రూ.15వేలు, ఆధార్,పాన్, ఎ.టి.ఎం కార్డులను సదర వ్యక్తి ప్రసాద్ కు కండక్టరు లక్ష్మీనరసమ్మ రాచపల్లి వద్ద ప్రయాణికుడికి అందజేశారు. కండక్టరు నిజాయతీని డిపో మేనేజర్ బి.మైనోద్దీన్, ట్రాఫిక్ సూపర్వైజరు పెద్దన్న, సూపర్వైజర్లు ఉత్తన్న, విశ్రాంత అసిస్టెంట్ మేనేజర్ హరి మోహన్ తదితరులు కండక్టర్ లక్ష్మీ నరసమ్మ ను అభినందించారు.

## వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధిగా ఆనందరంగారెడ్డి ఎన్నిక

### – హర్షం వ్యక్తం చేస్తున్న వైస్సార్సీపీ నాయకులు

**మడకశిర, మేజర్ న్యూస్ :** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్య సాయి జిల్లా అధికార ప్రతినిధిగా మాజీ ఏడీసీసీ బ్యాంకు జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద రంగా రెడ్డి ని ఎన్నిక చేయడం సంతోషించదగ్గ విషయం అని వైస్సార్సీపీ నాయకులు తెలిపారు.శనివారం ఆనంద రంగా రెడ్డి నివాసం వద్ద పెద్ద ఎత్తున వైస్సార్సీపీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుతగా నాయకులు ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వైస్సార్సీపీ పార్టీ జిల్లా ప్రతినిధిగా పదవి బాధ్యతలు చేపిట్టినందుకు ఆయనకు వైస్సార్సీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల పైన మరియు హక్కుల పైన తమ గళం విప్పుతామన్నారు. వైస్సార్సీపీ నాయకులు కలిసి ఐకమత్యంగా కలిసి పోరాడాలన్నారు. వైస్సార్సీపీ పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని అప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని వైస్సార్సీపీ పార్టీ జిల్లా ప్రతినిధి ఆనందరంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఆసుపత్రి అభివృద్ధికి సహకరించండి : ఎమ్మెల్యే

తనకల్లు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక 30 పడకల ఆసుపత్రి అభివృద్ధికి డాక్టర్ లతోపాటు కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. శనివారం ఆసుపత్రి కమిటీ సమావేశంలో చైర్మన్ కందికుంట వెంకట ప్రసాద్ కమిటీ సభ్యులుగా సోంపాలెం నాగభూషణం, సురేష్, గోపి, శ్రీనివాసులు ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేదలకు సేవ చేయడంలో డాక్టర్లతో పాటు కమిటీ సభ్యులకు కూడా బాధ్యతగా మెలగాలన్నారు. రోగులు ఉపశమనం కోసం ఆసుపత్రికి వస్తే నిర్లక్ష్యం చేయకుండా సేవాదృక్పథంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవిందు, జనసేన మండల కన్వీనర్ కెవి రమణ, వాల్మీకి అశోక్, బ్రహ్మానంద రెడ్డి, తెలుగుదేశం పార్టీ వార్డు మెంబర్ దామోదర, నవీన్, ఓబులేసు, వైద్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు అభివృద్ధి ఫలాలు

### – గోకులం షెడ్ ను ప్రారంభించిన తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర, మేజర్ న్యూస్ :రాష్ట్రం లో పేద ప్రజలకు మంచి చేసే విధంగా వివిధ అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వం చేపడుతోందని మాజీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు.: మండల పరిధిలోని వైబి హళ్లి పంచాయతి కోనప్పపాల్యం గ్రామంలో శనివారం శ్రీనివాస్ అనే రైతుకు చెందిన గోకులం షెడ్ ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంలో భాగంగా గోకులం షెడ్ ను ప్రారంభించామన్నారు. రైతాంగానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ,సర్పంచ్ రామాంజి నేయులు, రవీంద్ర రెడ్డి,శీనప్ప, కుమార్, నరసేగౌడ్, తిమ్మప్ప, ఆయుకట్టు చైర్మన్ వెంకట శివారెడ్డి, మాజీ ఎంపిటిసి నాగప్ప, డీలర్ శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, యూనిట్ ఇంచార్జ ప్రసాద్, శివ శంకర్, ఉపాధిహామీ సిబ్బంది, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని మల్లమీదపల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం సంక్రాంతి సంబరాలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గులు వేసి, భోగి మంటలు వేసి,పాల పొంగులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది లక్ష్మీదేవి, కమలమ్మ, శోభ , కళావతి, వాసవి, సుకన్య, సుమ , అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలి

**- సిఐ రాఘవన్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నేటి కాలంలో రోజు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని,ప్రజలు అప్రమత్తంగ ఉంటూ నేరాలపై అవగాహన పెంపొందించుకోవాలని సిఐ రాఘవన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మారుతినగర్, నూతన కెనరా బ్యాంక్ వద్ద ప్రజలకు, మహిళలకు అవగాన కల్పించారు. సోషియల్ మీడియ అయినటువంటి వాట్సప్‌లో ఓ యాప్ వస్తోంది అని, దానిని టచ్ చేయగానే మన వాట్సప్ మారి పోవడమే కాకుండ,మన బ్యాంకు ఖాతాలోని డబ్బులు కాజేయడం జరుగుతోందని, అదే విధంగ అనుచిత వ్యక్తులు ఫోన్ చేసి మీకు గుప్త నిధులు ఇస్తామని చెప్పిన,మీకు లాటరి తగిలిందని నమ్మబలికిన వాటిని నమ్మకండని, ఏదైన గుర్తు తెలియని నెంబరు నూండి వీడియో కాల్ వచ్చి, మేము డియస్పి, సిఐ, యస్ఐ మాట్లాడుతున్నాం, మీమీద ఓ కేసు నమోదైంది, మీరు పలానా స్టేషన్ కు రావాలని పిలిచిన భయపడకుండా వెంటనే ఆ సమాచారం ను స్థానిక పోలీస్ స్టేషన్ లోని యస్ఐకు లేదా డయల్ 100 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, ఎవరు సైబర్ నేరాలకు బలి కావద్దని సూచించారు, అదే విధంగ మీ పిల్లలకు 2 లక్షలు ఖర్చు పెట్టి నూతన బైకులు తీసిస్తున్నారు, కాని 2 వేలు పెట్టి మీ పిల్లలకు హెల్మెట్లు తీసిస్తున్నారా, రేపు రోడ్డు మీద వెళ్ళేటపుడు జరగరానిది జరిగితే మీ పిల్లల పరిస్థితి ఏంటీ, రోడ్డు ప్రమాదంలో వారు చనిపోతే మీరు తట్టుకోగలరా, వారికి తలకు తీవ్ర గాయం అయ్యి ఆసుపత్రి పాలు అయితే మీరు భరించగలరా, మీ పిల్లలకు కాలు లేదా చేతులు విరిగితే మీరు ఒపికగ ఉండగలరా అని తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. సమాజం కోసం పోలీసులు అహర్నిసలు కష్టపడుతున్నారని, మీరు ఎవరు సైబర్ నేరాలకు బాధ్యులు కాకూడదని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో యస్ఐ రమేష్ బాబు, ఏయస్ఐ మురళి, మహిళా పోలీస్ నందిని పాల్గొన్నారు.

## జిల్లా యాక్టివిటీ సెక్రటరీగా సర్పంచ్ అంజి నాయక్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నేడు మనందరి జననేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యాక్టివిటీ సెక్రటరీగా అంజి నాయకులు ఏకగ్రీవ ఎన్నిక చేయడం జరిగింది. ఆదివారం జిల్లా అధ్యక్షురాలు నియోజకవర్గ సమన్వయకర్త శ్రీమతి ఉషశ్రీ చరణ్ సూచనతో మండలం నాగినాయన చెరువు సర్పంచ్ అంజి నాయక్ ను మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తించి శ్రీ సత్య సాయి జిల్లా యాక్టివిటీ సెక్రటరీగా ఎన్నుకున్న సందర్భంగా వైయస్సార్ పార్టీ మండల నాయకులు తన స్వగృహానికి వెళ్లి అంజి నాయక్‌కు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు, ట్రాక్టర్ శ్రీరాములు, రఘునాథ్ రెడ్డి, కొనతట్టుపల్లి సూర్య ప్రతాప్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, సురేష్, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు. తమ ఎన్నిక కృషి చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఉషశ్రీ, జిల్లా, నియోజకవర్గ సీనియర్ నాయకులకు ప్రతి ఒక్కరికి అంజి నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైసిపి జిల్లా కమిటీలో తాడిపత్రిలో ఆరు మందికి స్థానం

తాడిపత్రి మేజర్ న్యూస్:
వైకాపా పార్టీలో చురుగ్గా పాల్గొంటున ఆరు మంది తాడిపత్రి వాసులకు జిల్లా కమిటీలో స్థానం దక్కింది. ఈ జిల్లా కమిటీలో యాడికి మండలం పెద్ద పేట గ్రామానికి చెందిన టి. లక్ష్మీదేవికి జిల్లా ఉపాధ్యక్షులుగా, అలాగే దళిత సంఘ నాయకుడు గురు శంకర్ జిల్లా అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించారు. అలాగే షెక్ కాజా పీర్, కోసేనేపల్లి నరసింహారెడ్డి, పేరం ప్రతాపరెడ్డి, షేక్ బాబా ఫక్రుద్దీన్ లకు సెక్రటరీ కమిటీలో ఎంపికైనట్లు ఈ మేరకు శనివారం కేంద్ర కార్యాలయం విడుదల చేసింది.

## వైసిపి నూతన బి బ్లాక్ కన్వీనర్ సిఎన్‌పి నాగరాజుకు ఘన సన్మానం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టౌన్ బి బ్లాక్ కన్వీనర్ గా నూతనంగా నియమితులైన సిఎన్‌పి నాగరాజుకు పట్టణంలో వైసిపి నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం వైసిపి యువ నాయకులు ఆయనకు పూలమాల దుశ్వాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ శిఖర కలశ ప్రతిష్టాపన

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు పంచాయతీ పరిధిలోని కాపు చన్నంపల్లి గ్రామంలో శనివారం ఘనంగా ఆలయ శిఖర ప్రతిష్టాపన మహోత్సవం గ్రామస్తుల సహకారంతో నిర్వహించారు, ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండి అర్చకులు, వెంకటేశ్వర్లు, కిషోర్ స్వామి, లింగప్ప పోతులప్ప స్వామి విగ్రహాన్ని, శిఖరాన్ని సుందరంగా అలంకరణ చేసి అర్చనలు హోమాలు కలశ స్థాపన, పూర్ణాహుతి గ్రామస్తులు చేత నిర్వహించారు. హాజరైన భక్తాదులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయ అభివృద్ధి కోసం టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి ఈ పూజ కార్యక్రమానికి హాజరై రూ.పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు, ముఖ్య అతిథులుగా రాష్ట్ర టిడిపి , ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, తిప్పారెడ్డి, నందీష్, తదితర టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రేపటి నుండి ఆటల పోటీలు

**ధర్మవరం మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రవైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆటలపోటీలు నిర్వహించనున్నట్లు బీజేపీ కార్యాలయ సిబ్బంది శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలు ఈనెల 13,14 తేదీలలో స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరుగుతాయన్నారు. గాలిపటాలు, గోలీలు, బొంగరాలు, గంగిరెద్దులు, హరిదాసు, ముగ్గుల పోటీలు, పిండివంటలు తదితర పోటీలను సం ప్రదాయ పద్ధతులలోనిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.25వేలు, ద్వితీయ బహుమతి రూ.15వేలు, తృతియ బహుమతి రూ.10వేలు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడాఉత్సవాలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** అఖిల భారతీయవిద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో సత్యసాయిజిల్లా ధర్మవరంశాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా క్రీడాఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వాసుదేవ మాట్లాడుతూ... స్వామివివేకానంద యువ అందరికి స్ఫూర్తి దాయకమన్నారు. అనంతరం కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు శ్రీనివాసులు, గిరి, హరి, రాజేశ్లుపాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధిగా మేదర శంకర ఎన్నిక



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధిగా మేదర శంకర నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామీద అత్యంత విశ్వాసం నమ్మకంతో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా కమిటీలో అధికార ప్రతినిధి గా అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డికి రాజంపేట పార్లమెంట్ సభ్యులు వైయస్ ఆర్ సీపీ రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి పొలిటికల్ డైనమిక్ లేడి లీడర్ మాజీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గం సమన్వయ కర్త కేవి ఉషాశ్రీ చరణ్‌కు, చరణ్ రెడ్డికి పార్టీ పెద్దలకు అందరికి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేస్తున్నానన్నారు. నాకు అప్పగించిన బాధ్యతలను దృష్టిలో ఉంచుకొని అందరి సహాయ సహకారాలతో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలియజేశారు

## సంక్రాంతి సెలవుల్లో ప్రజలు మెలకువలు పాటించాలి

**- ఎస్సై రమేష్ బాబు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ దృష్ట్యా మీరు మీ ఇళ్ళకు తాళాలు వేసి ఊరు వెళ్తున్నట్లయితే మెలుకువలు పాటిస్తూ మీ విలువైన వస్తువులు, బంగారం, డబ్బు మీ ఇంటిలో పెట్టి వెళ్ళకండి దయచేసి మీ బంధువుల ఇళ్లలో లేదా బ్యాంక్ లాకరులో పెట్టి వెళ్లాలని ఎస్సై రమేశ్ బాబు సూచించారు. ఇంటికి, బైకుకు కచ్చితముగా స్మార్ట్ లాక్ వేసి వెళ్ళండి, అది చుట్టు ప్రక్కల వారు అలెర్ట్ అయ్యేలా ఓ అలారం వస్తాది, అది మీ ఇళ్లకు, మీ బైకుకు చాలా వరకు ఉపయోగపడుతుందన్నారు. ఎక్కువ రోజులు ఏ ఊరు వెళ్ళిన, వెళ్ళే ముందు 9440796843నంబర్ కి, సమాచారం తెలపాలి. లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్ళండి. దయచేసి ప్రతి ఒక్కరు వ్యక్తిగతముగా బాధ్యతగా వ్యవహరించండి. కొన్ని చిన్న చిన్న నియమాలు పాటిస్తూ సురక్షితముగా, ఎలాంటి మోసాలకు దొంగతనాలకు పడకుండా నియంత్రించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## నేడు మండలంలోని రెండు పంచాయతీలలో విద్యుత్తు కు అంతరాయం..

**– ఏఈ వెంకటేశ్వర్లు**

**రామగిరి మేజర్ న్యూస్:** నేడు మండలంలోని నసనకోట ,మాదాపురం పంచాయతీలతోపాటు వెంకటాపురం గ్రామంలో కూడా విద్యుత్ అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఏఈ మాట్లాడుతూ సాంకేతిక కారణాలు ,మెయింటెనెన్స్ పనులు ఉండడం వల్ల ఈ అంతరాయం ఏర్పడుతోందని ఆయన తెలియజేశారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని రైతులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## వడ్డె ఓబన్న చరిత్ర చిరస్మరణీయం

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని వడ్డే కమ్యూనిటీ హాలు వద్దస్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న చరిత్ర చిరస్మరణీయమ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వడ్డేర్ల ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కేక్కట్ చేసి వీరునికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించడంపై సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రిటీష్ సైన్యంతో వీరోచితంగా పోరాడిన వడ్డే ఓబన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. స్వతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న వీరమరణం తెలుగుజాతి గర్వించదగ్గదని వారె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే ఆనందబాబు, వడ్డెర జిల్లా సాధికార కార్య దర్శి వలిపి రామాంజనేయులు, మాజీ కౌన్సిలర్ మారుతి, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పీవీ శివకుమార్, నాయకులు వెంకటేష్, శ్రీరాములు, మల్లికార్జున, గోగుల నారాయణస్వామి, ఎర్రిస్వామి, మధు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## వడ్డెర్లకు లభించిన గుర్తింపు..

### – ఎంపీపీ ఆది నారాయణ యాదవ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: వడ్డే ఓబన్న స్వతంత్ర సమరయోధునిగా గుర్తించి, ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం ప్రకటించడం రాష్ట్రవ్యాప్తంగా గల వడ్డెర్ల కు లభించిన గుర్తింపు, గౌరవమని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బి.కొట్టాల గ్రామంలో ఎంపీపీ స్వగృహంలో వడ్డెర్ల సంఘ నాయకులతో కలిసి వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది నారాయణ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడ్డ వడ్డెర్లు తమ ఉనికి, హక్కుల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏ ప్రభుత్వం స్పందించలేదని, నేడు కూటమి ప్రభుత్వం వడ్డెర్ల సంక్షేమానికి, అభివృద్ధి కి, వారికి సమాజంలో తగు గౌరవం కల్పించడానికి చర్యలు చేపట్టిందని అందులో భాగంగా స్వామి భక్తికి, విశ్వాసానికి ప్రతీకగా నిలిచి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అనుచరునిగా బ్రిటీష్ దొరల దౌర్జన్యానికి దాష్టికానికి వ్యతిరేకంగా పోరాడిన వడ్డే ఓవన్న త్యాగాలను గుర్తించిన కూటమి ప్రభుత్వం స్వతంత్ర సమరయోధునిగా గుర్తించి ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం వడ్డెర్లకు లభించిన గౌరవమని పేర్కొన్నారు. అనంతరం ఓబన్న చిత్రపటాన్ని ఆవిష్కరించి పూల మాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల సంఘం మండల అధ్యక్షులు వెంకటపతి, ఆది, రమణ, వీర నారప్ప, పెద్దన్న, నరేంద్ర, శ్రీనివాసులు, బిజెపి మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విఐపి క్రికెట్ టోర్నమెంట్‌లో టీచర్స్ జట్టుపై పొలిటీషన్ జట్టు ఘన విజయం

మడకశిర, మేజర్ న్యూస్ :స్థానిక పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం జర్నలిస్టులు మరియు పోలీసుల ఆధ్వర్యంలో వీఐపీ సంక్రాంతి ప్రీమియర్ లీగ్ లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం రూరల్ సీఐ రాజకుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో భాగంగా మొదటి మ్యాచ్ పొలిటీషన్ జట్టు మరియు టీచర్స్ జట్టు పోటీ పడ్డాయి.పోటీలో భాగంగా తొలుతగా టీచర్ జట్టు మూడు వికెట్ల నష్టానికి 149 పరుగులు చేయగలిగింది. అనంతరం పొలిటీషన్ జట్టు 146 పరుగులకే టీచర్ జట్టును కట్టడి చేయడంతో 3పరుగుల తేడాతో పొలిటిషన్ జట్టు విజయం సాధించింది.జట్టు విజయంలో 58 పరుగులతో భక్తర్ కీలక పాత్ర పోషించారు.



# వెనుకబడిన వర్గాల వారు రాజకీయాల్లో రాణించాలి

### – వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్ :** చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించిన ప్పుడే ఆ వర్గాలలో అభ్యున్నతి సాధ్యమని, వెనుక బడిన వర్గాల వారు రాజకీయాల్లో రాణించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. కదిరి పట్టణంలో శనివారం వడ్డే ఓబన్న 218 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. వెనుకబడిన వర్గాల వారు రాజకీయాల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించినప్పుడే ఆ వర్గాలలో అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం వడ్డెర్ల, వెనుకబడిన వర్గాల విజయంగా భావిస్తున్నామన్నారు .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు



ప్రత్యేకంగా వెనుకబడిన వర్గాల వారి తరఫున ప్రత్యేకమైన కృతజ్ఞతలు అని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కేక్ కట్ చేయడంతో పాటు వడ్డే ఓబన్న పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

# కదిరి రేణుకా హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స

### – మహిళ కడుపులోని 7 కిలోల గడ్డను తొలగించిన వైద్యులు – మీడియా సమావేశంలో డాక్టర్ రేణుక రెడ్డి

కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని రేణుక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు అరుదైన శస్త్రచికిత్స చేశారు. ఓ మహిళ కడుపులో ఉన్న 7 కిలోల గడ్డ ను శాస్త్ర చికిత్స ద్వారా వైద్యులు బయటకు తొలిగిం చారు. వైద్యులు తెలిపిన వివరాలు.. నల్లచెరువు మండలం లోని తవలమ్మర్రి గ్రామం, దిగువపల్లికి చెందిన మహిళ రోగి మంజుల ఈ నెల 8న రేణుక హాస్పిటల్కు వచ్చింది. గత 6 సంవత్సరాలుగా పొట్టవాపు తో ఇబ్బంది పడుతోందని, బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రి కి తీసుకెళ్లి చూపించానని, కదిరి రేణుకా హాస్పిటల్ లో వైద్యం చేసేందుకు వైద్యులు సరేనన్నట్టు రోగి తల్లి చెప్పారు. దీంతో వైద్యులు అన్ని పరీక్షలు చేసి రోగికి అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని చెప్పారు. అందుకు పేషెంట్, వారి బంధువులు అంగీకరించడంతో రేణుక హాస్పిటల్ వైద్యుల బృందం డాక్టర్ రేణుకారెడ్డి, డాక్టర్ రిషిత రెడ్డి, డాక్టర్ విజయ్ బాబు, డాక్టర్ భాస్కర్ నాయక్ లు శస్త్రచికిత్స నిర్వహించారు. మహిళ కడుపు లో నుంచి 7 కిలోల ఫైబ్రయిడ్ తో పాటు 7





కిలోల గడ్డను తొలగించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్లు రేణుకా రెడ్డి తెలిపారు. ఇలాంటి ఎన్నో రకాల శస్త్రచికిత్సలకు ఇక్కడి ప్రజలు బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్తుంటారని, అలాంటి వారికి కదిరిలోనే ఇలాంటి ఆపరేషన్లు చేసి మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని డాక్టర్ రేణుకారెడ్డి, డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు.



# నల్లమాడలో ప్రారంభమైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి క్రికెట్ టోర్నమెంట్

నల్లమాడ, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "పల్లె సింధూరమ్మ క్రికెట్ టోర్నమెంట్" పోటీలను శనివారం మండల కేంద్రంలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ను 8 రోజుల పాటు నిర్వహిస్తామని, ఈ టోర్నమెంట్ లో నియోజకవర్గ స్థాయిలో దాదాపు 34 జట్లు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.20,116లు, రెండో బహుమతి రూ.10,000లు ప్రైజ్ మనీ అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు మొత్తం మూడు మ్యాచ్ లు నిర్వహిం చారు. ముందుగా కొత్త చెరువు, అగ్రహారం జట్లు తలపడగా మండల టీడీపీ కన్వీనర్ మైలే శంకర టాస్ వేయగా, పంచాయతీ కార్యదర్శి దాది రెడ్డి విశ్వనాథ రెడ్డి బ్యాటింగ్ చేసి మాచ్ ను ప్రారంభించారు. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కొత్త చెరువు జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 155 పరుగులు సాధించింది. అనంతరం బాటింగ్ కు దిగిన అగ్ర హారం 70 పరుగులకు ఆలౌట్ అవడం జరిగింది. అనంతరం పోటీపడిన బొగ్గలపల్లి (54) జట్టుమీద నల్లమాడ ఏ (55) విజయం సాధించింది. అనంతరం చివర మ్యాచ్ ఒడిసి మండల కన్వీనర్ జయచంద్ర టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. నల్లమాడ జూనియర్స్ (126), పాత బాలాజీ స్కూల్



(65) విద్యార్థులు పోటీ పడగా నల్లమాడ జూనియర్స్ జట్టు గెలిచింది. ఈ సందర్భంగా పంచా యతీ కార్యదర్శి. డి విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ యువ త క్రీడల్లో బాగా రాణించాలని ఆకాంక్షించారు. యువతను ప్రోత్సహించడానికి తనవంతుగా విన్నర్ జట్టుకు 5000 రన్నర్స్ 2000 అదనంగా ఇస్తున్నట్లు తెలిపారు. మండల కన్వీనర్ ఇతర నాయకులు మాట్లాడుతూ క్రీడలతో మానసిక వికాసం కలుగుతుందని, యువత అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నటు వారు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు క్రికెట్ అభిమానులు పెద్ద ఎత్తున యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జీవో నెంబర్117 రద్దుపై ఎస్టీయు హర్షం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ ను పరిగణలోకి తీసుకొని,జీవో 117 రద్దు చేయడం పట్ల ఎస్ టి యు జిల్లా సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శులు సంపత్ కుమార్, రవిచంద్ర, వెంగమ నాయుడు నాయకులు శ్రీనివాసులు, శివయ్య, మల్లికార్జున,శంకర్ నారాయణ ,హనుమంతు హర్షం వ్యక్తం చేశారు. గతంలో యువ గలం పాదయాత్ర కు వచ్చిన సందర్భంగా కొత్తచెరువులు నారా లోకేష్ కి ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి వినతి పత్రము అందజేసినట్లు ఆయన తెలిపారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలకు జీవం పోసినట్లు అవుతుందని, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం వల్ల ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య కూడా తిరిగి అవకాశం ఉందని తెలిపారు. జీవ రద్దు చేయడం పట్ల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల ఆర్థిక విషయాల్లో కూడా సరైన నిర్ణయం తీసుకుని ఉద్యోగ ఉపాధ్యాయులకి న్యాయం చేయాలని కోరారు. అంతేకాక బదిలీల చట్టం రూపొందించ ప్రమోషన్లు ఇవ్వాలని సర్వీస్ రూల్స్ పట్ల శ్రద్ధ చూపి వాటిని రూపొందించడానికి కృషి చేయాలని కోరారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



శింగనమల,మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న 218 జయంతి వేడుకలు బిజెపి జిల్లా కార్యాలయంలో ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు వడ్డే కుంచెపు గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్ర మంలో శింగనమల, బుక్కరాయసముద్రం బిజెపి మండల అధ్యక్షులు ఓబిరెడ్డి, నాయకులు శాంత కుమార్, అశోక్, చంద్రమోహన్ రెడ్డి, గౌతమ్ దిలీప్ రాజా,శ్రీనాథ్, మల్లోబలు, యువరాజ్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ వడ్డే ఓబున్న గొప్ప స్వతంత్ర సమరయోధులని, రేనాటి రణధీరుడని ఆనాడు బ్రిటిష్ వాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసి ధైర్యంగా ఎదుర్కొన్న గొప్ప స్వాతంత్ర సమరయోధుడని తెలియజేశారు.ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి స్వాతంత్ర సమరంలో పాల్గొని దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడని ఇలాంటి మహనీయుని జీవితం నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు

## బయమ్మ మృతి బాధాకరం

### - మాజీ మంత్రి డాక్టర్ పల్లె

నల్లమాడ, మేజర్ న్యూస్ : టిడిపి సీనియర్ నాయకుడు టెంట్ కుళ్ళాయి రెడ్డి సతీమణి బయమ్మ మృతి అత్యంత బాధాకరమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. నల్లమాడ లో తెలుగుదేశం పార్టీకి చెందిన కుల్లాయి రెడ్డి సతీమణి బయమ్మ గుండె పోటు తో మృతి చెందారనే విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నల్లమాడ కు విచ్చేసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. బయమ్మ మృతి అత్యంత బాధాకరమని,ఆమె లేని లోటు ఆ కుటుంబానికి తీరని లోటని, మృతురాలి కుమారుడు సూర్యనారాయణ రెడ్డిని ఓదార్చి, ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్,కేశవ రెడ్డి, బుట్టి నాగభూషణం, నాయుడు రిటైర్డ్ ఉపాధ్యాయుడు లక్ష్మన్న, అబ్బాస్ ఖాన్, పాపారాయుడు, ఇతర టీడీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం

కదిరి, మేజర్ న్యూస్: గత ఏడాది డిసెంబర్ 24వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి మోయిన్ ఖాన్ వైద్య ఖర్చుల నిమిత్తం 1980 ఎస్ఎస్సి పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు రూ. 90 వేలు ఆర్థిక సాయాన్ని కదిరి రూరల్ పరిధిలోని కుమ్మర వాండ్ల పల్లి లో ఉన్న స్పేస్ కళాశాలలో శనివారం ఆయన తండ్రి తజముల్లా కు అందజేశారు. మానస ధార సేవా సంస్థ, 1980 ఎస్.ఎస్.సి పూర్వ విద్యార్థులు కలిసి మొత్తం 1 లక్ష 15 వేల రూపాయలు అందజేసినట్లు మానస ధార సేవా సంస్థ నిర్వాహకులు యం.యస్. ప్రశాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, ఖాజాపూర్, రాజారెడ్డి, మైనుద్దీన్, అమర్నాథ్, రామాంజి, లక్ష్మీ నారాయణ, నిజాం, బాబురావు తదితరులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధులపై అవగాహన..



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సీజనల్ వ్యాధులపై లోని బత్తలపల్లి, బుగ్గపల్లి, కొట్లపల్లి గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ,( హ్యూమన్ మెటా నిమో వైరస్ ) వివాహ వయస్సు పై ప్రజలకు అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. హ్యూమన్ మెటా నిమో వైరస్ బారిన పడిన వారినుండి తుమ్ములు, దగ్గినపుడు వెలుపడే తుంపర్ల ద్వారా సన్నిహితంగా ఉన్న వారికి, వైరస్ బారిన పడిన వారిని తాకి అచేతులతో ముక్కు,కళ్ళు,నోటిని తాకిన వారికి, చిన్న పిల్లలకు, వ్యాధినిరోధక శక్తి తక్కువ ఉన్నవారిలో దీని ప్రభావము ఎక్కువగా ఉండునని తెలియపరచి, దగ్గు, ముక్కు కారడం, జ్వరము, గొంతు నొప్పి మొదలగు లక్షణాలు కలిగి ఉండునని ఇన్ఫెక్షన్ కలిగిన 3-6రోజులలో లక్షణాలు బయట పడుతాయని తెలియ పరచి ఈ వైరస్ వలన భయపడవలసిన అవసరము లేదని , కొన్ని సూచనలు పాటించిన ఈ వైరస్ బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండేదరని సాధ్య మైనంత వరకు కరచాలనము ఇవ్వద్దని, పలకరింపులో నమస్కారం చేయవలెనని, బయటకు వెళ్ళినపుడు మాస్కు ధరించ వలెనని, బయటనుంచి వచ్చాక చేతులు కాళ్ళు శుభ్రముగా కడుక్కోవాలని, పౌష్టికాహారము భుజించాలని చిన్న పిల్లలు వృద్ధుల పట్ల మరింత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని,వ్యక్తి గత శుభ్రత పాటించి పౌష్టికాహారం తీసు కోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరు తుందని, డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండ ఉండాలని ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు. ఈకార్యక్రమంలో సామజిక ఆరోగ్య అధికారి నగేష్, సూపర్ వైజర్ చంద్రకళ, ఎమ్మెల్ హెచ్‌పీ లు సత్యమ్మ, విజయ భాస్కర్, ఆరోగ్య కార్యకర్తలు పుష్ప, మంజులవాణి, అంగన వాడి టీచర్ యశోద, ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, హసీనా పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు శనివారం ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయం లోనూ అధికారులు, తెదేపా నాయకులు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి అధికారికంగా ఘనంగా నిర్వహించారు. నల్లమాడ సచివాలయం -1 పంచాయతీ సెక్రెటరీ విశ్వనాథ రెడ్డి, మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, ప్రధానోపాధ్యాయులు చాంప్లా నాయక్ మాట్లాడుతూ స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ వారిపై తిరుగు బాటు చేసి వారి వెన్నులో వణుకు పుట్టించిన మహోన్నత నాయకుడని కొనియాడారు. నేటి యువతకు స్ఫూర్తి ప్రధాతని ఆ వీరుని సేవలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జనవరి 11 వ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషకర మన్నారు. కూటమి ప్రభుత్వం వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించడం ఓ మంచి శుభ పరిణామన్నారు.కార్యక్రమంలో తహసిల్దార్ రంగనాయకులు,



పంచాయతీ కార్యదర్శి విశ్వనాథరెడ్డి, మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, ప్రధానోపాధ్యాయుడు ఆర్ చాంప్లా నాయక్, పల్లపు ప్రతాప్ పల్లపు శ్రీరాములు, (గాంధీ) అబ్బాస్ ఖాన్ , సలాం ఖాన్, డ్రైవర్ నరసింహులు, జె. రవీంద్ర, నరసింహు లు, డి. ఆంజనేయులు, నాగ భూషణం విశ్వనాథ్ కె. బి. మంజునా థ, రెడ్డి, శ్రీనివాసులు ,నాగభూషణం ,పల్లపు ప్రసాద్, విశ్వనాథ్ ,ప్రసాద్, గోపాల్, మణికుమారి, అధికారులు, పాల్గొన్నారు.

## ఏపిటిఎఫ్ రాష్ట్ర ఉద్యమ నేత పరమేశ్వరరావు వర్ధంతి సభ..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉద్యమ నేత పూర్వ ప్రధాన కార్యదర్శి నూతలపాటి పరమేశ్వరరావు మూడవ వర్ధంతి సభ స్థానిక ఉపాధ్యాయ భవన్ లో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎన్ రఘురామీ రెడ్డి పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు, రాష్ట్ర కార్యదర్శి జి. పాతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ కామ్రేడ్ పరమేశ్వర రావు విద్యా ఉపాధ్యాయ రంగానికి అందించిన సేవలు గురించి కొనియాడారు. త్యాగాల పునాదుల మీద ఉపాధ్యాయ ఉద్యమాన్ని మొక్కవోని దీక్షతో అచంచల ఆత్మవిశ్వాసం తో అలుపెరుగని మహా తపస్వి మహోన్నత శిఖరం పరమేశ్వర రావు అని పేర్కొన్నారు.

ఆయన సేవలను స్మరించుకొని వారి ఆశయాలను సాధించడానికి ఏ పి టి ఎఫ్ అనంతపురం జిల్లా శాఖ సిద్ధంగా ఉంటుందని తెలుపుతూ.. వారి మూడవ వర్ధంతికి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో సబ్ కమిటీ సభ్యులు నరేష్ కుమార్, సతీష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి రాష్ట్ర కౌన్సిలర్ వెంకట రమణ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వన్నప్ప నాయకులు రామ్మోహన్ రంగనాయకులు లక్ష్మీనారాయణ రవి ఈశ్వరయ్య గోపాల్ రెడ్డి రమేష్ హరి వెంకటేశులు ఎల్లప్ప రంగా నాయుడు పాల్గొన్నారు.




## పౌష్టికాహార కిట్లు అందజేసిన ఎమ్మెల్యే

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని గోళ్ళవారిపల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పౌష్టిక ఆహార కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో అందించే సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్యంగా గర్భవతులు బాలింతలు, పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ జయ మ్మ, అంగన్వాడీ కార్యకర్త రజిని, సహాయకురాలు నాగలక్ష్మి, టిడిపి నాయకులు రాజారెడ్డి, కావిడి ప్రవీణ్ కుమార్, దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి, దేగానివారిపల్లి శంకర్ నాయుడు, వంక పల్లి నారాయణరెడ్డి, చామంతి వెంకటరమణ, మిట్టీ కిష్టప్ప, రమణారెడ్డి, శ్రీనివాసులు, రెడ్డప్ప రెడ్డి, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి నూతన మండల అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేసిన ఇంచార్జ్ ఈరలక్కప్ప..



రొళ్ల మేజర్ న్యూస్:వైసీపీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గంలోని మండలాల వారీగా వైసిపి మండల పార్టీ అధ్యక్షులుగా నియమిమిస్తు ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది ఈ శుభ సందర్భమున జగన్మోహన్ రెడ్డికి పార్టీ పెద్దలకు నాయకులకు మరియు నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన ఇంచార్జ్ ఈరలకప్ప.

## వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం




కదిరి, మేజర్ న్యూస్: గత ఏడాది డిసెంబర్ 24వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి మోయిన్ ఖాన్ వైద్య ఖర్చుల నిమిత్తం 1980 ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు రూ. 90 వేలు ఆర్థిక సాయాన్ని కదిరి రూరల్ పరిధిలోని కుమ్మర వాండ్ల పల్లిలో ఉన్న స్పేస్ కళాశాలలో శనివారం ఆయన తండ్రి తజముల్లా కు అందజేశారు. మానస ధార సేవా సంస్థ, 1980 ఎస్.ఎస్.సి పూర్వ విద్యార్థులు కలిసి మొత్తం 1 లక్ష 15 వేల రూపాయలు అందజేసినట్లు మానస ధార సేవా సంస్థ నిర్వాహకులు యం.యస్. ప్రశాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, ఖాజాపీర్, రాజారెడ్డి, మైనుద్దీన్, అమర్నాథ్, రామాంజి, లక్ష్మీ నారాయణ, నిజాం, బాబురావు పాల్గొన్నారు.

## గ్రామీణ యువకుల్లో క్రీడా ప్రతిభను వెలికి తీయాలి

### - ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతాల యువకుల్లో ప్రతిభను వెలికితీయడానికి క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ క్రికెట్ టోర్నమెంట్ విన్నర్స్ కప్ ను ఆయన ఆవిష్కరించారు. కాలవ ఫౌండేషన్ తరపున గెలుపొందిన జట్టుకు కాలవ భరత్ రూ.40 వేల నగదును అందజేస్తాడని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కరేగౌడ్ర మంజునాథ్, క్లస్టర్ ఇంఛార్జి కాలవ సన్నన్నలు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండల ఆరోగ్య కేంద్రాన్ని శని వారం జిల్లా వైద్యాధికారి ఫైరోజా బేగం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సిబ్బంది హాజరు పుస్తకాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఆరోగ్య కేంద్ర పరిసరాలను, ఓపి, ల్యాబ్ వార్డ్ లను పరిశీలించారు. వైద్యశాలకు విచ్చేసిన రోగులతో మాట్లా డారు. రోగులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. డెలివరీ వార్డు లో ఉన్న సదుపాయాలపై ఆరా తీశారు. సిబ్బందితో సమావేశం నిర్వహించి సమయ పాలన పాటించాలని అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని, నిర్లక్ష్యం వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యా ధికారి కల్పనా రెడ్డి, సిహెచ్ రామచంద్రా రెడ్డి, సిబ్బంది సూర్యనారాయణ రెడ్డి, ల్యాబ్ టెక్నీ షియన్ శంకర, సూప ర్వైజర్ సుధాకర్, ఏఎన్ఎంలు మంజుల, రామాంజులమ్మ, శోభ రాణి, ఎఫ్ఎన్ ఓ శ్రావణి, టైగర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సేవలో 100వ ఉచిత పశువైద్య శిబిరం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** పాడి పరిశ్రమ అభివృద్ధి, పాడి రైతులకు అదనపు ఆదాయం కల్పించడానికి, మేలిమి జాతుల రకాల పశు వులను రైతులను అందించడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న ఉచిత పశు గర్భకోశ చికిత్స శిబిరాలలో భాగంగా శనివారం దిగ్విజయంగా 100వ శిబి రాన్ని మండల పరిధిలోని గుంజేపల్లిలో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని, దీనికి సహకరించిన రైతులకు కృతజ్ఞతలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. పాడి రైతులు ఎదుర్కొనే సమస్యలు, పశువుల సోకే వ్యాధుల నివారణ వాటికి వినియోగించాల్సిన మందులు జాగ్రత్తలు గురించి, పాల అధిక దిగుబడి కి తీసుకోవాల్సిన చర్యల గురించి, మేలి రకపు పశువుల గురించి, వాటి సంరక్షణ, వాటికి వినియోగిం చాల్సిన గ్రాసం గురించి రైతు లకు ఈ సందర్భంగా వివరించారు. పశువులలో చూడి నిర్ధారణ, ఎదకు వస్తూ కట్టకుండా నిలిచిపో యినవి, పూర్తిగా ఎదకు రాని లాంటి పశువులను పరీక్షించారు. నట్టల నివారణకు మందులు అందజేశారు. గర్భకోచ వ్యాధులు ఉన్న వాటిని, యద లక్షణాలు ఉన్న పశువులను, చూడి పశువులను గుర్తించి వాటి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సంబంధిత రైతులకు సూచించారు. ఉచిత పశు గర్భకోశా చికి త్సల ద్వారా మేలైన రకపు జాతులను పొందవచ్చున్నారు. ప్రభుత్వం సబ్సిడీ ధరలపై వీటిని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి రామేశ్వరరావు, మండల పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు నిలిపివేయడం హర్షనీయం

### - ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: హంద్రీనీవా కాలువ రెండవ దశ పనులకు లైనింగ్ పనులను ప్రభుత్వం నిలుపుదల చేయడం పై ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి . మల్లికార్జున శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను చేపట్టకూడదని హంద్రీనీవా కార్యాలయం ఎదుట మరియు జిల్లా వ్యాప్తంగా వివిధ రూపాలలో రైతులను సమీకరించి ఉధృతంగా చేపట్టిన ఆందోళనలను, రైతాంగానికి జరిగే నష్టాన్ని ఉద్యోమం ద్వారా గుర్తించిన ప్రభుత్వం రైతుకు సానుకూలంగా లైనింగ్ పనులను ఆపడానికి స్వాగతిస్తున్నామన్నారు. ఈ కాలువకు లైనింగ్ పనులను చేస్తే జిల్లా వ్యాప్తంగా భూగర్భ జలాలు అడుగంటిపోయి తద్వారా బోరు బావుల్లో నీరు ఇంకిపోయి రైతాంగం నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. జిల్లా ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలతో సాధించుకున్న ఈ ప్రాజెక్టు ప్రాధాన్యత లేకుండా పోతుందన్నారు. జిల్లాలో హంద్రీనీవా కాలువ వచ్చిన తర్వాత భూగర్భ జలాలు పెరిగి వేలాది మంది రైతులు పంటలు పండించుకుంటున్నారని, అలాంటి ప్రాజెక్ట్ కు, నష్టపోతుందన్నారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు ఆపాలని రైతం గం తో పాటు రైతు సంఘం , పత్రికలు అందరూ వ్యతిరేకించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఈ ఆందోళనలను గుర్తించి లైనింగ్ పనులను ఆపాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల జిల్లా రైతంగం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో హంద్రీనీవా కాలవను వెడల్పు చేసి జిల్లాకు అధిక నీరు అందించాలని, ఆయకట్టును స్థిరీకరించి పంట పొలాలకు నీరు అందించాలని మల్లికార్జున కోరారు.

## గోకులం షెడ్లను ప్రారంభించిన మాజీ మంత్రి పల్లె, జనసేన పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్

### - పత్తి చంద్రశేఖర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పల్లె రఘునాథ్ రెడ్డి





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని జగరాజుపల్లి గ్రామంలో రైతు నరసింహమూర్తి పొలంలో నిర్మించిన గోకులం షెడ్లను శనివారం మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం ద్వారా పాడి రైతులకు ఎంతో లబ్ధి చేకూర్చే విధంగా ఒక్కో గోకులం షెడ్డు కు రూ. 2.07 లక్షలు ఖర్చుచేసి నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకొని గోకులం షెడ్లు నిర్మించుకొని పాడి ద్వారా మరింత ఆదాయం ఉంది ఆర్థిక స్వాలంబన సాధించాలని పత్తి చంద్రశేఖర్ అభిలాషించారు.

### ఘనంగా పత్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు..

పుట్టపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జనసేన పార్టీ నాయకులు, పత్తి చంద్రశేఖర్ అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పుట్టపర్తి నియోజకవర్గం లోని కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానుల నడుమ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం పత్తి చంద్రశేఖర్ కేక్ కట్ చేయగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడి పందెములు చట్టరీత్యా నిషేధం..

ఆడిన వారు ఆడించినవారు పై కఠిన చర్యలు తప్పవు ఎస్సై కృష్ణవేణి తాడిమర్రి మేజర్ న్యూస్ తాడిమరి మండలంలో విశ్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలలో జరిగే కోడిపందాలు చట్ట ఆదిత్య నిషేధమని ఎస్సై కృష్ణవేణి శనివారం నాడు విలేకరుల సమావేశంలో ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా కోడి పందాలు జూదము టెంకాయ పందాలు ఇలాంటివి ఆడటం చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని అదేవిధంగా గ్రామాలలో కోడిపందెములపై టామ్ టామ్ వేయడం ప్రచారం చేసుకొని అనధికారికంగా ఈ కోడి పందాలు నిర్వహించడం ఆమానుషమని ప్రజలు అప్రమత్తులై ఈ పందాల జోలికి వెళ్ళవద్దని కోరి ప్రమాదం తెచ్చుకోవద్దని తెలిపారు.

# సంక్రాంతి పండుగను ప్రజలు సాంప్రదాయంగా సందడిగా జరుపుకోవాలి : ఎస్పీ వి.రత్న



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో సంక్రాంతి పండుగ ప్రజలందరూ సాంప్రదాయ పద్ధతిలో సందడిగా జరుపుకోవాలని, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జూద క్రీడలు పేకాట, కోడి పందాలు, వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై చట్టరీ చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి రత్న హెచ్చరించారు. పండగ సందర్భంగా సెలవులు రావడంతో ఎవరైనా తమ స్వగ్రామాలకు వెళుతున్న వారు విలువైన బంగారు ఆభరణాలు, వస్తువులు లాకర్లో గాని లేదా తమ వెంట తీసుకుని వెళ్ళి భద్రపరుచుకోవాలని సూచించారు. పోలీసు వారు ప్రజల కోరకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఎల్.హెచ్.ఎం. ఎస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాహనాలలో తమ సొంత గ్రామాలకు వెళ్లేవారు రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొని సురక్షితంగా తమ స్వగ్రామాలకు వెళ్లాలన్నారు. అక్రమ మద్యం రవాణా కు అడ్డుకట్టు వేసే విధంగా చెక్ పోస్టులు వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో కోడిపందాలు పేకాట వంటి వాటిపై డ్రోన్ కెమెరాలతో, బెట్టింగ్ వంటి కార్యకలాపాల నిర్వాహకుల పై నిఘా ఏర్పాటు చేశామని, అటువంటి వాటివి జరగకుండా ప్రత్యేక పోలీస్ టీములు ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా జూద క్రీడలో నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే సంబంధించిన పోలీస్ వారికి తెలియజేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.



## ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులను సన్మానించిన వైద్య బృందం

తనకల్లు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక 30 పడకల ఆసుపత్రిలో నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు సోంపాలెం నాగభూషణం, శ్రీనివాసులు, సురేష్, గోపి లను శనివారం వైద్య బృందంతోపాటు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ దృశ్యాలవలు, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రజక సహకార సంఘం అధ్యక్షుడు మిరాశి వేమనారాయణ, జనసేన మండల కన్వీ నర్ కె.వి రమణ, మాధవ రెడ్డి, నరేష్ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు వడ్డెర్లు ఘనంగా నిర్వహించారు. వడ్డే ఓబన్న చిత్రపటం ఏర్పాటు చేసి పూల మాలలు వేసి కేక్ కట్ చేశారు. అనంతరం వడ్డే ఓబన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సంద ర్భంగా వడ్డెర సంఘం నాయకుడు దేరంగుల ఆది మాట్లాడుతూ రేనాటి స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 1807లో జన్మించారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తెల్లవారిపై చేసిన పోరాటం వర్ణించలే నిదని, వడ్డెర్లందరూ ఓబన్న ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని, వడ్డె ఓబన్న లాంటి మహాను భావుడు గురించి ఈ దేశంలో ఉన్న ప్రతి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఓబన్న జన్మదిన వేడుకలు ప్రభుత్వ లాంఛనాలతో జరపడం సంతోషమని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్లు కేతన వెంకటపతి, నెంబర్ వెంకటేష్, కేతన ప్రభాకర్, ఆంజనేయులు, గోగుల లక్ష్మీనారాయణ, మంజుల రమణ, దేరంగుల నరేంద్ర, పెద్దన్న, ఆటో వీర నారప్ప, బయిముతక వెంకటేష్, మల్లెల శ్రీనాథ్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువరైతు ఆత్మహత్య



తాడిమర్రి మేజర్ న్యూస్ : తాడిమరి మండలంలో దాడి తోట గ్రామంలో శనివారం నాడు కూనప్ప గారి నగేష్ 41 సంవత్సరాలు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు రైతు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు రైతు తన వ్యవసాయం పొలంలో గతంలో చాలాసార్లు బోర్లు వేసినట్టు అయితే బోర్లానందు తగినంత నీళ్లు పడక దాదాపు 20 లక్షలు అప్పు చేసుకున్నట్లు ఈ అప్పులను తీర్చలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు మృతునికి భార్య లక్ష్మీదేవి కలదు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బిజెపి నూతన పట్టణ అధ్యక్షుడికి ఘన సన్మానం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ హిందూపురం పట్టణ అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన బి.ఉదయ్ కుమార్‌ను ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు మునిసిపల్ 18వ వార్డు కౌన్సిలర్ సతీష్ కుమార్ కార్యాలయం నందు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు హిందూపురం బిజెపి చరిత్రలో మొదటిసారి దళితున్ని అధ్యక్షుని గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ 30 సంవత్సరాలు గా మంద కృష్ణా మాదిగ సుదీర్ఘంగా ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేశారో ఆ పోరాటానికి మద్దతు గా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మా దళితుల కల సాకారం చేస్తున్న తరుణంలో మాదిగల అందరి తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరియు హిందూపురం పట్టణ బీజేపీ శాఖ కి కృతజ్ఞతలు తెలియచేస్తూ కూటమి ప్రభుత్వానికి మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పార్లమెంట్ అధ్యక్షులు ఆనంద్, లేపాక్షి మండల కన్వీనర్ నరస, సడ్లపల్లి నాగరాజు, కొట్నూరు నాగరాజు, బిజెపి నాయకులు బద్రి, పృథ్వీ, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు హిందూపురం పట్టణంలో శ్రీ కంఠాపురం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యదర్శి బాలాజీ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్, దుర్గా నవీన్ కౌన్సిలర్ మంజుల, డిఇ రమేష్ కుమార్, ప్రసాద్ రంగప్ప, నెట్టప్ప, అమర్నాథ్, ప్రెస్ వెంకటేష్, మొద శివ టైలర్ గంగాధర్ కౌన్సిలర్స్ సతీష్ కుమార్, గిరి వెంకటేష్, సునీల్ కుమార్ దుర్గ నాని, వడ్డెర నాయకులు అక్కులప్ప వెంకటేష్, నాగరాజు, శివాగోవింద్, నారాయణ స్వామి, మంజునాథ్, గంగాధర్ జయచంద్ర, మురళి, గురుశంకర్, నందిస్ రాజా నాగేంద్ర, హరీష్, జ్యోతి, పురుషోత్తం, ప్రజా సంఘాల నాయకులు లైఫ్ వరల్డ్ ఉదయం కుమార్, ఉమర్ ఫరూక్ చైతన్య గంగిరెడ్డి, బీఎస్పీ శ్రీరాములు, వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**– ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ఓబన్న స్నేహితుడు – భరణాన్ని అధికారులు ఎగ్గొట్టడంతో మొదలైన పోరు**



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తెలుగునాట తొలిసారి సవాల్ చేసిన సైరా ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి మిత్రుడు, జీవితంలోను, పోరాటంలోను, మరణంలోను స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం తొలిసారి ఆయనను స్వాతంత్ర సమరయోధునిగా గుర్తించింది. ఇకపై ప్రతి జనవరి 11న వడ్డే ఓబన్న జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో వడ్డే ఓబన్న చరిత్ర ఇప్పుడు అందరిలో ఆసక్తిని రేపుతోంది. నంద్యాల జిల్లాలోని సంజామల మండలం నొస్సం గ్రామానికి చెందిన వడ్డె సుబ్బయ్య, సుబ్బమ్మ దంపతులకు ఓబన్న 1807 జనవరి 11న జన్మించారు. ఉయ్యాలవాడ తాత చెంచుమల్ల జయరామరెడ్డిది ఇదే గ్రామం. ఓబన్న తండ్రి గ్రామ రక్షకునిగా(తలారీ)గా పనిచేసేవారు. ఈ రెండు కుటుంబాల మధ్య మంచి సంబంధాలు ఉండేవి వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు సందర్భంగా మండల కన్వీనర్ రంగారెడ్డి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ ఆధ్వర్యంలో చిలమత్తూరు అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ వద్ద ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహం వరకు భారీ ఎత్తున ఊరేగింపుగా వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంజనప్ప, నందీశప్ప, బాలాజీ, నాగరాజు యాదవ్, గౌరీ శంకర్, గంగాధర్, విశ్వనాథ్, శ్రీదేవి, జనసేన నాయకులు చిన్న ప్రవీణ్, రమణ, అగ్గి శ్రీనివాసులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పోరాట యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధులు, పోరాట యోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా పట్టణంలోని శ్రీకంఠపురం సర్కిల్ వద్ద గల వడ్డే ఓబన్న విగ్రహానికి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేనాటి వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అనుచరుడిగా బ్రిటిష్ కాలం నాటి గ్రామ రక్షకులకు జీతాలు తెల్లదొరలు రద్దు చేశారని అప్పుడు వడ్డే ఓబన్న తెల్లదొరల వారిని సైతం ధైర్యంగా ఎదుర్కొని పేదవారికి అండగా నిలబడ్డారని స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు, మండల కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు ఇంచార్జులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లకు కూటమి ప్రభుత్వం తక్షణమే
# రూ.15వేలు జమ చేయాలి

### -ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఆటోడ్రైవర్లకు ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రూ.15వేలు వెంటనే జమ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి డిమాండ్ చేశారు. నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఆటోడ్రైవర్స్ యనియన్ నగర రెండవ మహాసభ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.మల్లికార్జున అధ్యక్షతన నిర్వహించారు. అంతకుముందు స్థానిక ప్రెస్‌క్లబ్ నుండి టవర్ క్లాక్, ఐరన్ బ్రిడ్జి మీదుగా సీపీఐ కార్యాలయంలో ఆటోడ్రైవర్లు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి మల్లికార్జున హాజరై ప్రసంగిస్తూ చదువుకున్న నిరుద్యోగ యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక ఆటోలు నడపుకుంటున్న కుటుంబాలను పోషించుకుంటున్నారని, ఇలాంటి పరిస్థితులను యువతను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు... వారి చలానాలు, ఫైన్ల పేరుతో వేధింపులకు గురిచేస్తున్నాయన్నారు. రవాణా రంగ కార్మికులపై అపరాధ రుసుమును విధిస్తూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ 894 ను తక్షణమే రద్దు చేయాలన్నారు. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పోలీస్ ,ఆర్టిఏ దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. నగరంలోని ప్రభుత్వాసుపత్రి వద్ద మహిళా ఆటో డ్రైవర్లు డివైడర్ల కారణంగా జీవనోపాధికి ఇబ్బందిగా మారిన డివైడర్లను తక్షణమే తొలగించాలన్నారు. ఆటో డ్రైవర్లు విధిగా యూనిఫామ్ వేసుకోవాలని లైసెన్స్ పొందాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్, నగర అధ్యక్ష కార్యదర్శులు కృష్ణుడు ,చిరంజీవి ,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవేణి ,మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు ,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణ నాయక్ ,జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర ,దుర్గాప్రసాద్ జిల్లా ట్రెజరర్ సురేష్ బాబు, రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, సిద్ధ ,మహిళా ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు భాగ్యలక్ష్మి ,అస్మత్, ఆటో యూనియన్ నాయకులు రఘు భాషా నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ కొట్టాల గ్రామంలో
## సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో సమావేశం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం ఎన్ కొట్టాల గ్రామంలో సిపిఐ పార్టీ శాఖ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశానికి ఎన్ కొట్టాల శాఖ కార్యదర్శి ఉమ్మర్ భాషా అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ లు పాల్గొని మాట్లాడుతూ ఈనాడు రైతులకు సకాలంలో పంటలు పండగ చాలా కష్టాలలో వున్నారు. మరియు వలసలకు పోతున్నారు. అటువంటివారిని వలసలకు పోనికుండా నిలుపుదల చేసి, ఉపాధి హామీ పనిని కుటుంబంలో ఉన్న 18 సంవత్సరాల పైబడి 60సంవత్సరాల లోపల ఉండు ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ కార్డులు ఇచ్చి వారికి దినసరి కూలి 600రూపాయలు, ప్రతి ఒక్కరికి 200రోజులు ఉపాధి హామీ పనిని కల్పించాలి, ఉపాధి హామీ పనిని రైతాంగానికి అనుసంధానం చేయాలి అదే విధంగా రైతులకు అవసరమైనటువంటి ప్రభుత్వం రైతులకు 90 శాతం సబ్సిడీతో పనిముట్లు, విత్తనాలు, ఎరువులు సబ్సిడీతో ఇవ్వాలని సిపిఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుంది. రైతాంగాన్ని కాపాడే పార్టీ ఒక సిపిఐ పార్టీ అని ఇతర రాజకీయ పార్టీ నాయకులు ఈరోజు అధికారం కోసం తెలుగుదేశం, వైయస్సార్ పార్టీలు ఎన్నికల ముందు అనేక హామీలు రైతులకు ఇచ్చి, రైతులను మోసం చేసి ఓటును పరోక్షంగా దొంగలించుకుని గద్దెనిక్కడం రైతుకు ఇచ్చిన హామీని మరిచి కాలయాపన చేయడం పరిపాటిగా మారిందని, ఇలాంటి పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. రైతులకు మూడు నల్ల చట్టాలను రద్దు మరియు కేంద్ర గిడ్డంగుల కమిటీలను పెట్టుబడిదారులకు ఇవ్వకూడదని ఢిల్లీలో సత్తార్ సింగ్ దాలే వాళ 40 రోజులు దీక్షపుని కోమా లోకి గత వారం క్రితం కోమాలోకి పోవడం జరిగిందన్నారు. పాలన నాయకులకు సరైన బుద్ధి చెప్పే పద్ధతుల్లో సీపీఐ పార్టీ పిలుపునందుకుని ముందుకు వెళ్లాల్సిందిగా నాయకులు మాట్లాడటం జరిగింది. అనంతరం 2025 సిపిఐ పార్టీ సభ్యత్వ కార్డులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుస్సేన్, షేక్ బాషా, సయ్యద్ చాంద్ భాషా, భాష, మొదలగు వారు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా
## నిర్వహించడంపై కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

### వడ్డెర సంఘం నాయకులు దలవాయి
### వెంకటనారాయణ, దలవాయి పెద్ద మారెప్ప



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** దేశ స్వాతంత్ర్య పోరాట సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని తొలిసారిగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంపై వడ్డెర సంఘం నాయకులు దలవాయి వెంకటనారాయణ, దలవాయి పెద్ద మారెప్పలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శనివారం నగరంలోని కలెక్టరేట్‌లోని రెవిన్యూ భవన్‌లో వడ్డే ఓబన్న 218 జయంతి ఉత్సవాన్ని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, హాజరయ్యారు. అతిథులుగా వడ్డెర సంఘం నాయకులు దలవాయి వెంకట నారాయణ, దలవాయి పెద్ద మారెప్ప, జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశులు, టిడిపి అనంతపురం పార్లమెంట్ అంగన్వాడి అధ్యక్షురాలు దళవాయి రమాదేవి,వడ్డే సరళ,దలవాయి,వెంకటేశులు,బిసి రాష్ట్ర డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, కడియాల కొండన్న,టిఎల్ఎన్ మూర్తి, పరమేష్ హాజరయ్యారు.వారు మాట్లాడుతూ వడ్డే ఓబన్న ఒక కులానికే కాదు అందరికోసం భారతదేశ ప్రజల కోసం బ్రిటిష్ వారితో పోరాడిన మొట్టమొదటి స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. వడ్డెర్ల కోసం వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కొన్ని సంవత్సరాల నుంచి వడ్డెర్లు వెనుకబడి ఉన్నారని వారిని ఎస్టీ జాబితాలో చేర్చి విద్య ఆర్థిక రంగాలలో చైతన్యవంతులుగా మార్చుడానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు. వడ్డెర్లకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని, యంత్రాలలో సబ్సిడీ రుణాలు అందజేయాలని, కొండ క్వారీలలో ప్రమాదవశాస్తూ మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్, బిసి సంక్షేమ సంఘం అధికారులు, వడ్డెర సంఘం నాయకులు, వడ్డే సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసిపి ఇంచార్జ్ దీపికా వేణుకు
## కృతజ్ఞతలు తెలిపిన వైసిపి నూతన కన్వీనర్లు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్:** హిందూపురం పట్టణంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డిని వైసిపి నూతన కన్వీనర్లు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నూతన మండల కన్వీనర్లు అయిన లేపాక్షి కన్వీనర్ నిసార్, రూరల్ మండల కన్వీనర్ సంతేబిదనూరు రాము, పట్టణ ఏబి బ్లాక్ కన్వీనర్లు మన్సూర్ ఖాన్, సి ఎన్ పి నాగరాజు జిల్లా సెక్రెట్రిలు తిప్పేరుద్రయ్య, కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి, మనేసముద్రం గిరి, జిల్లా స్పో కస్ పర్సన్ కొల్లకుంట శివశంకర్ రెడ్డి దీపికా వేణు రెడ్డిని కలిసిన వారిలో కలరు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జీటీలు మోడల్ డిఎస్సీకి
# దరఖాస్తు చేసుకోండి

### ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్




**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్జీటీలకు నిర్వహిస్తున్న మోడల్ డిఎస్సీ కి దరఖాస్తు చేసుకోవడానికి చివరి గడువు ఈ నెల అనగా జనవరి 12వ తేదీ అర్ధరాత్రి సమయం వరకు ఉంటుందని ఆ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ తెలిపారు. కళ్యాణదుర్గం పట్టణంలోని దొడఘట్ట రోడ్డులో గల జ్యోతిర్మయి కళాశాల యందు ఈ నెల 19న డిఎస్సీ మోడల్ పరీక్ష ఉంటుందని ఆయన తెలిపారు. ఈ పరీక్ష రాయడానికి కేవలం కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. మోడల్ పరీక్షలో ఎక్కువ మార్కు లు తెచ్చుకున్నవారికి బహుమతులను నగదు రూపంలో అందజేస్తా మన్నారు. కావున ఈ సదవకాశాన్ని ప్రతి డిఎస్సీ అభ్యర్థి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు
## వడ్డె ఓబన్న చరిత్ర చిరస్మరణీయం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాయలసీమలో తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని వడ్డెర్లు అన్నారు. అనంతపురం రూరల్ మండలం కృష్ణంరెడ్డిపల్లిలో వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకుని శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ తెల్లదొరల వెన్నులో వణుకు పుట్టించిన రేనాటి వీరుడు వడ్డెర ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న అన్నారు. బ్రిటిష్ వారి కాలంలో రాయలసీమ ప్రాంతంలో పాలెగాళ్ల పోరాటంలో ముఖ్య భూమిక పోషించారన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సర్వ సైన్యాధ్యక్షులుగా ఉండి బ్రిటిష్ వారిపై విరోచిత పోరాటం చేశారన్నారు. రాయలసీమ ప్రాంతాల్లో కరువు విలయ తాండవం చేస్తున్న సమయంలో ప్రజలు పన్నులు కట్టలేని పరిస్థితిలో వారికి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో వడ్డెర వృత్తిదారులు ఐక్య పోరాటాల ద్వారానే వారి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి రామకృష్ణ సిపిఐ నాయకులు కే రామాంజనేయులు జి రామాంజనేయులు టిడిపి నాయకులు మల్లెల తిరుపతయ్య నాగభూషణ శ్రీరాములు పోలన్న కే రామకృష్ణ ,గ్రామ వడ్డే సోదరులు పాల్గొన్నారు.

## వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికా వేణును
## ఘనంగా సత్కరించిన మండల కన్వీనర్



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డిని చిలమత్తూరు మండలం నూతన వైసిపి కన్వీనర్ రామకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి పూలబొకే అందించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో చిలమత్తూరు మండలం వైసిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవడమే ధ్యేయం



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి మాజీ సీఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ సీఎం గా చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తానని చిలమత్తూరు మండల కన్వీనర్ గా నూతనంగా ఎన్నికైన ఎస్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేసి పూలమాలు వేసి మహానేతకు ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం బాణాసంచ పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం ఎందాకైనా పోరాడుతానని, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తనకు మండల కన్వీనర్ గా అవకాశం కల్పించిన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త టి.ఎన్ దీపిక వేణు రెడ్డి, పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించి ప్రజల తరఫున నిలబడతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.